# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 1, ఆగష్టు 2023 16 పేజీలు




## ప్రతి తల్లి తన బిడ్డకు తల్లిపాలు అందించాలి

-కలెక్టర్ పమేలా



9లో...

## ఏబీ స్విచ్లు లేకుండానే
# నేరుగా విద్యుత్ సరఫరా

**ఎగిరి పడుతున్న నిండుప్రాణాలు - పట్టించుకోని ట్రాన్స్‌కో ఉన్నతాధికారులు**

గుండాల ప్రభాతవార్త : ప్రభుత్వం ఒకవైపు వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు కోట్లాది రూపాయలు వెచ్చించి ఎప్పటికప్పుడు విద్యుత్ మరమ్మతులు చేపడుతున్న క్షేత్రస్థాయిలో మాత్రం అందుకు భిన్నమైన వాతావరణం కొటొచ్చినట్లు కనిపిస్తుంది. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలో విద్యుత్ సరఫరా నిమిత్తం ఏర్పాటు చేసిన ట్రాన్స్ ఫార్మర్ల వద్ద ఏబీ స్విచ్లు లేకుండా నేరుగా విద్యుత్ సరఫరా జరుగుతుండడంతో ఎప్పుడు ఏ ఉపద్రవం ముంచుకోస్తుందోనంటు అటు వ్యవసాయ రైతాంగం, ఇటు వినియోగదారులు బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీయాల్సిన దుస్థితి నెలకొన్నది. ప్రధానంగా గత దశాబ్ద కాలంగా విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు మంజూరు చేస్తున్నారే తప్ప అందుకు అవసరమైన ఏబీ స్విచ్లులు అమర్చకపోతుండడంతో





- ఇంకారాని స్పష్టమైన ఆదేశాలు
- ప్రభుత్వ నిర్ణయం మేరకే లబ్ధిదారులను ఎంపిక చేస్తామంటున్న అధికారులు

## మైనార్టీలకు ఆర్థిక సాయంపై
# ఆశలు

ప్రభాతవార్త-నల్లగొండ : రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీలు ఆర్థికంగా ఎదిగేలా రూ.లక్ష ఆర్థిక సాయం పథకాన్ని ప్రారంభించింది. దీనికి సంబంధించిన జీవో ఆర్‌టి నెంబర్ 78ని జిల్లా మైనారిటీ సంక్షేమశాఖకు పంపించింది. ఇందులో ముస్లింలు, బుద్ధిస్టులు, జైనులు, సిక్కులు, పార్శీల తెగలకు చెందిన కుటుంబాలకు ఆర్థిక సాయం అందించాలనేది ప్రభుత్వం లక్ష్యంగా కనిపిస్తోంది.

2లో...

## రాజకీయ భవిష్యత్‌ను ఇచ్చిన కాంగ్రెస్‌ను
# వీడేది లేదు




- పార్టీ మార్పుపై చేస్తున్న ప్రచారం ఊహాజనితం
- చివరి శ్వాస వరకు కాంగ్రెస్‌తోనే అంటున్న ఆర్‌డిఆర్

ప్రభాతవార్త, సూర్యాపేట : సుదీర్ఘ కాలంగా కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ పార్టీ శ్రేణుల, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు, పలుమార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్ననలను పొందినట్లు రాజకీయ భవిష్యత్‌ను ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని వీడేది లేదని, పార్టీ మార్పుపై చేస్తున్న ప్రచారం ఊహాజనితమని మాజీ మంత్రి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, టిపిసిసి ఉపాధ్యక్షుడు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. చివరి శ్వాస వరకు కాంగ్రెస్‌తోనే ఉంటానని,

2లో...

## దోమల బెడదతో
# బెంబేలెత్తుతున్న జనం



వివరాలు 2లో..

- నివారణ చర్యలపై దృష్టిసారించిన వైద్య సిబ్బంది
- ఆయిల్ బాల్స్‌తో దోమల అరికట్టేందుకు కృషి
- సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తమైన అధికారులు

నడిగూడెం, ప్రభాతవార్త : వర్షాలతో వాతావరణంలో మార్పు వచ్చింది. అధిక వర్షాలకు భూగర్భ నీటి మట్టం పెరిగింది. వీధులన్నీ చిత్తడిమయంగా మారాయి. మురుగు కాలువల్లో ఇప్పటికీ వరద నీరు ప్రవహిస్తూ దుర్వాసన వస్తుంది. మురుగు కాలువలను శుభ్రం చేయకపోవడంతో దుర్వాసన రావడంతో పాటు దోమలు ముసురుతున్నాయి. రోజు రోజుకు దోమల బెడద తీవ్రమవుతుంది. దీంతో జనం ఇబ్బందులు పడక తప్పడం లేదు. గ్రామపంచాయితీ కార్మికులు సమ్మె చేస్తుండడంతో మురుగు కాలువలు, వీధులను శుభ్రం చేసే నాధుడే కరువయ్యారు. వీధుల్లో చెత్త పేరుకుపోయి దోమలు, ఈగలు ముసురుతున్నాయి. దోమల బెడద తీవ్రమవడంతో జనం ఆందోళన

# దోమల బెడదతో బెంబేలెత్తుతున్న జనం

మొదటి పేజీ తరువాయి

చెందుతున్నారు. వర్షాలకు ఒక వైపు సీజనల్, అంటు వ్యాధులు ప్రబలనున్నందున జాగ్రత్తలు తీసుకోవాలని మరో వైపు ప్రభుత్వం, అధికారులు సూచిస్తుండగా దోమల బెడద మాత్రం తీరడం లేదని ప్రజలు వాపోతున్నారు. జిల్లాలోని 23 మండలాల్లో 475 గ్రామాలు ఉన్నాయి. ఏ గ్రామంలో చూసినా సాయంత్రం 5, 6 గంటలు కాగానే దోమలు ప్రత్యక్షమవుతున్నాయి. ఉదయం 8, 9 గంటల వరకు కూడా దోమల ఇళ్లలోనే ముసురుతుండడంతో వ్యాధుల బారిన పడతామేమోనని జనం ఆందోళన చెందుతున్నారు. సీజనల్ వ్యాధులు దగ్గు, జలుబు, గొంతు నొప్పి, జ్వరం, కడుపు నొప్పి, వాంతులు, విరేచనాలు, శ్వాసకోశ సమస్యలు సీజనల్ వ్యాధులుగా చెప్పవచ్చు. వర్షాకాలంలో మలేరియా, డెంగ్యూ జ్వరం, టైఫాయిడ్ జ్వరంతో పాటు హెపటైటిస్-ఎ వ్యాధులు వెలుగు చూస్తుంటాయి. వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరు ఈ వ్యాధుల బారిన పడే అవకాశం ఉంది. కలుషిత ఆహారం, మురుగు నీరు ఎక్కువ కాలం ఒకే చోట నిల్వ ఉండి వాటిపై దోమలు వాలడం ఈ వ్యాధులకు ప్రధాన కారణం. దోమలతో వ్యాపించే మలేరియా, డెంగ్యూ కొన్ని సందర్భాల్లో ప్రమాదకరంగా మారుతాయి. ముందుగా గుర్తించి అశ్రద్ధ చేయకుండా చికిత్స చేయించుకోవాలి. దోమల బెడద రోజు రోజుకు తీవ్రమవడంతో జనం నివారణ చర్యలు తీసుకుంటున్నారు. చేతులను శుభ్రంగా కడుక్కుంటున్నారు. కలుషిత ఆహారం, తాగే నీటి విషయంలో జాగ్రత్త పడుతున్నారు. డయేరియా, టైఫాయిడ్, జ్వరం రాకుండా చర్యలు తీసుకుంటున్నారు. దోమలు కుట్టకుండా దోమ తెరలు, జెట్ కాయిల్స్ వాడుతున్నారు. ఇళ్ల చుట్టూ పరిసరాల్లో మురుగు నీరు నిల్వ ఉండకుండా చూసుకుంటున్నారు. జంక్ ఫుడ్‌కు దూరంగా ఉంటున్నారు. బ్యాక్టీరియా, వైరస్, ఫంగస్‌లు దోమలు వృద్ధి కావడానికి అనువైన సమయం కావడంతో వైద్యాధికారులు, సిబ్బంది గ్రామాల్లో ప్రజలకు తగిన సూచనలు, సలహాలు ఇస్తూ సీజనల్ వ్యాధుల బారిన పడకుండా చూస్తున్నారు. వర్షాకాలంలో డెంగ్యూ కేసులు కూడా నమోదయ్యే అవకాశం ఉంది. పగటి పూట, సాయంత్రం వేళల్లో కుట్టే ఆడ ఎడిస్ ఈజిప్ట దోమల ద్వారా డెంగ్యూ వ్యాధి వ్యాప్తి చెందుతుందని డాక్టర్లు పేర్కొంటున్నారు. ప్లేట్‌లెట్ కౌంట్ గణనీయంగా తగ్గనున్నందున వైద్యాధికారులు గ్రామాల్లో దోమల నివారణ చర్యలు తీసుకుంటున్నారు. ప్రభుత్వం సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూడాలని ఆదేశించడంతో వైద్యాధికారులు రంగంలోకి దిగారు. ముఖ్యంగా గ్రామాల్లో పారిశుద్య కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం 26వ రోజుకు చేరింది. దీంతో గ్రామ వీధుల్లో చెత్త పేరుకుపోయింది. మురుగు కాలువల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లే నాధుడే లేరు. దోమల నివారణ మందులు కూడా పిచికారీ చేయడం లేదు. ఇంటింటికి తిరిగి చెత్తను కూడా తీసుకుపోవడం లేదు. దీంతో పారిశుద్య పనులు ఎక్కడికక్కడే స్తంభించిపోయి సీజనల్ వ్యాధులు మరింత పెరిగే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా దోమల నివారణకు జిల్లా అధికారుల సూచనల మేరకు గ్రామాల్లో అధికారులు చర్యలు చేపట్టారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారుల ఆదేశాల మేరకు దోమల నివారణకు ఆయిల్ బాల్స్ తయారు చేసే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. నీరు నిల్వ ఉన్న చోట ఆయిల్ బాల్స్‌ను వదిలితే దోమలను నివారించవచ్చని వైద్యాధికారులు పేర్కొంటున్నారు. గ్రామాల్లో ప్రయోగాత్మకంగా ఆయిల్‌బాల్స్‌ను దోమల నివారణలో భాగంగా ఉపయోగించేందుకు కృషి చేస్తున్నారు. రంపం పొడి, ఇసుక, సున్నం, ఇంజన్ ఆయిల్ ఉపయోగించి ఆయిల్‌బాల్‌ను తయారు చేస్తున్నారు. దానిని ఒక క్లాత్‌లో ఉంచి ఇంజన్ ఆయిల్‌లో కొంత సేపు నానబెడతారు. దీంతో ఆయిల్ బాల్స్‌ను తయారవుతాయి. వాటిని మురుగు కాలువలు, గుంతల్లో వేయడం ద్వారా దోమల నివారించవచ్చని వైద్య సిబ్బంది అంటున్నారు. ముఖ్యంగా డెంగ్యూ వ్యాధికి కారణమవుతున్న దోమల నివారణలో ఆయిల్ బాల్స్ ఉపయోగపడతాయంటున్నారు. ఈ బాల్స్‌ను మురుగు గుంతల్లో వేయడంతో బాల్స్ నుండి నూనె బయటకు వచ్చి మురుగు నీటి పైభాగాన ఒక వలయంగా ఏర్పడుతుంది. ఈ క్రమంలో మురుగు నీటిపై దోమలు వాలకుండా ఉండాయని తద్వారా దోమలు పుట్టకుండా, వ్యాప్తి చెందకుండా నివారించవచ్చని వైద్య సిబ్బంది అంటున్నారు. గత సంవత్సరం కూడా పలు గ్రామాల్లో ఆయిల్ బాల్స్‌తో దోమల బెడదను నివారించగలిగారు. ఈసారి కూడా దోమల బెడద నివారణలో భాగంగా ఒక వైపు వైద్య సిబ్బంది, మరో వైపు గ్రామాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, పంచాయితీ కార్యదర్శులు తగిన చర్యలు తీసుకుంటున్నారు.

# రాజకీయ భవిష్యత్‌ను ఇచ్చిన కాంగ్రెస్‌ను వీడేది లేదు

మొదటి పేజీ తరువాయి

పార్టీ మారుతున్నట్లు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఖండించడంతో పాటు ఆగ్రహం వ్యక్తం చేశారు. పనిగట్టుకుని బిఆర్‌ఎస్ నాయకులతో పాటు పలువురు స్వంత పార్టీ నాయకులు కూడా దుష్ప్రచారం చేయడం దురదృష్టకరమన్నారు. ప్రజలు, పార్టీ శ్రేణులు ఈ ప్రచారాన్ని నమ్మవద్దన్నారు. బిఆర్‌ఎస్ పార్టీ నాయకులెవరూ తనతో మాట్లాడలేదని, తనను పార్టీ మారమని అడిగే ధైర్యం ఎవరికీ లేదన్నారు. తాను కరుడుగట్టిన కాంగ్రెస్ వాదినని, కాంగ్రెస్ పార్టీ నుండి సూర్యాపేట ఎమ్మెల్యేగా పోటీ చేయడం, గెలుపొందడం ఖాయమని రాంరెడ్డి దామోదర్‌రెడ్డి స్పష్టం చేశారు. ఇందులో ఎలాంటి అనుమానం, సందేహాలు లేవన్నారు. స్థానికులు, స్థానికేతరులు అనే ప్రచారం సరైంది కాదన్నారు. నాలుగు దశాబ్దాలుగా సూర్యాపేటను అంటి పెట్టుకుని పార్టీ శ్రేణులకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి కష్టాల్లో పాలు పంచుకుంటూ పార్టీ అభివృద్ధికి పాటుపడుతున్న విషయాన్ని గుర్తించాలన్నారు. ఎవరూ పార్టీలో లేనప్పుడు కూడా తానొక్కడినే సూర్యాపేట నుండి గెలిచిన విషయాన్ని గుర్తు చేశారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేశానని, నాలుగు దశాబ్దాల రాజకీయ జీవితంలో పార్టీ మారకుండా కాంగ్రెస్‌లోనే కొనసాగానన్నారు. గతంలో చంద్రబాబునాయుడు, టిఆర్‌ఎస్ ఆవిర్భావ సమయంలో ముఖ్యమంత్రి కెసిఆర్‌లు తనను ఆయా పార్టీలోకి ఆహ్వనించినా వెళ్లలేదన్నారు. అధికార పార్టీ నాయకులు, ప్రతిపక్ష పార్టీ నాయకుల పార్టీ మార్పుపై దృష్టి పెట్టడం మాని భారీ వర్షాలతో నష్టపోయిన ప్రజలు, రైతులకు చేయూతనందించాలని, వారి ఇబ్బందులను తీర్చాలని దామోదర్‌రెడ్డి కోరారు. తనకు ఎలాంటి గ్రూప్‌లు లేవని, కాంగ్రెస్, సోనియా గాంధీ గ్రూప్‌లు మాత్రమేనన్నారు. జరగబోయే శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. పార్టీ మారు ్పపై చేసు ్తన్న ప్రచారం, కుట్రలను తిప్పి కొట్టాలని పార్టీ శ్రేణులకు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి పిలుపునిచా ్చరు.

# ఏబీ స్విచ్లు లేకుండానే నేరుగా విద్యుత్ సరఫరా

మొదటి పేజీ తరువాయి



విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ల వద్ద తరచు విద్యుత్ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. వ్యవసాయ రంగానికి సరఫరా జరిగే విద్యుత్ సరఫరాలో ఎటువంటి సాంకేతిక సమస్య ఏర్పడ్డ సబ్ స్టేషన్‌లో ఎల్‌సి తీసుకుని విద్యుత్ మరమ్మతులు చేపట్టాల్సిన దుస్థితి గ్రామాల్లో నెలకొన్నది. ఎల్‌సి తీసుకోవాలంటే సంబంధిత గ్రామాల విద్యుత్ లైన్ మైన్ల అనుమతి పొందితే తప్ప విద్యుత్ సరఫరా సబ్ స్టేషన్‌లలో నిలిపివేసే అవకాశాలు లేకుండా పోయాయి. కొన్ని సందర్భాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయడానికి ట్రాన్స్ కో అధికారులు నిరాకరిస్తున్నడంతో అరచేతుల్లో ప్రాణాలు పెట్టుకుని రైతులే విద్యుత్ సరఫరా ఉన్నప్పుడే తాత్కాలిక మరమ్మతులు చేపటబోయి ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలు ఈ ప్రాంతంలో కొల్లలుగా ఉన్నాయి. అదే విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ల వద్ద ఏబి సిచ్చులు ఉంటే విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయం ఏర్పడ్డ తక్షనమే కల్ల ఎదుటనే ఏబీ స్విచ్ల ద్వారా విద్యుత్ సరఫరా నిలిపివేసి విద్యుత్ మరేమ్మత్తులు చేపట్టే అవకాశాలు ఉన్నాయి. అదే ఏబీ స్విచ్లు లేకపోవడంతో రైతులే నేరుగా విద్యుత్ సరఫరా జరుగుతున్నప్పటికీ అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని విద్యుత్ మరమ్మత్తులు చేపడుతున్నారు. జిల్లాలో ప్రధానంగా గుండాల మండలంలో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ల వద్ద ఏబి స్విచ్ లేకుండా నేరుగా విద్యుత్ సరఫరా జరుగుతుండడంతో ఎప్పుడు ఏ ఉపద్రవం ముంచుకొస్తుందోనని పల్లె ప్రజానీకం బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు. ప్రధానంగా వ్యవసాయ రంగానికి విద్యుత్ సరఫరా చేసే ట్రాన్స్ ఫార్మర్ల వద్ద నూటికి 60 శాతం ఏబీ స్విచ్చులు లేకుండా నేరుగా వ్యవసాయ రంగానికి విద్యుత్ సరఫరా జరుగుతున్నట్లు తెలుస్తుంది. దీంతో ఎటువంటి ట్రాన్స్ ఫార్మర్‌ల వద్ద ఫీజు వైర్లు కట్ అయినా, వ్యవసాయ బావుల వద్ద విద్యుత్ అంతరాయం ఏర్పడ్డ కట్టెలు పట్టుకొని విద్యుత్ మరమ్మత్తులు చేపట్టుకోవాల్సిన దుస్థితి నెలకొన్న కరెంటు ఉన్నతాధికారులు కనికరం చూపడం లేదంటేఊ పలువురు కర్షకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే రాత్రి వేళల్లో గృహవినియోగాలకు విద్యుత్ సరఫరా చేసే గ్రామాల్లోని ట్రాన్స్ ఫార్మర్ల వద్ద సైతం ఏబీ స్విచ్చులు లేకపోవడంతో ఏటువంటి చిన్న సమస్యలు తలెత్తిన విద్యుత్ సబ్ స్టేషన్ నుంచి ఎల్‌సి తీసుకోవాల్సిన దుస్థితి నెలకొన్నది. కొన్ని సందర్భాశలలో ఎల్‌సి అనుమతి లభించకపోవడంతో రాత్రి వేళలో విద్యుత్ సరఫరా లేక ప్రజలు అంధకారంలో కాలం వెళ్లదీయాల్సిన సందర్భాలు అనేకంగా ఉన్నాయి. గ్రామాల్లో నెలకొన్న విద్యుత్ అంతరాలను సరి చేయడానికి ఆయా గ్రామాల్లోని స్థానికులు ధైర్యం చేసి మరమ్మత్తులు చేయడానికి సాహసం చేస్తే కొన్ని సందర్భాల్లో విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు సైతం ఈ ప్రాంతంలో ఉన్నాయి. ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి విద్యుత్ ప్రమాదాలు తలెత్తకుండా వినియోగదారులకు మెరుగైన సదుపాయాలు కల్పన ధ్యేయంగా విద్యుత్ సామాగ్రిని ఎప్పటికప్పుడు సరఫరా చేస్తున్న క్షేత్రస్థాయిలో మాత్రం యాదాద్రి జిల్లా పరిధిలోని కొన్ని మండలాల్లో ఏబీ స్విచ్లు లేక నేరుగా విద్యుత్ సరఫరా జరుగుతుండడంతో తరచూ విద్యుత్ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 4,22,506 విద్యుత్ కనెక్షన్‌లు ఉండగా అందులో 1,12,260 వ్యవసాయ కనెక్షన్లు, 2,62,001 గృహఅవసరాల కనెక్షన్లు, 36,343 వాణిజ్య కనెక్షన్లు, 5089 పరిశ్రమల విద్యుత్ కనెక్షన్లు ఉన్నట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. వీటి పరిధిలో 63,93 సింగిల్ ఫేస్, 20,099 త్రి ఫేజ్, విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు ఉన్నాయి. ఏవీ స్విచ్లు లేక నిత్యం యమగండంగా మారిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ల వద్ద తక్షణమే ట్రాన్స్ కో ఉన్నతాధికారులు స్పందించి ఏవి స్విచ్లు ఏర్పాటు చేసి నిండు ప్రాణాలు ఏ మేరకు కాపాడుతారో వేచి చూడాల్సిందే.

# మైనార్టీలకు ఆర్థిక సాయంపై ఆశలు

మొదటి పేజీ తరువాయి

అయితే, లబ్ధిదారులను ఏ ప్రాతిపదికన ఎంపిక చేయాలి? ఏఏ అంశాలను పరిగణనలోకి తీసుకోవాలనే అంశాలపై స్పష్టమైన ఆదేశాలేవీ ఇంకా రాలేదు. గ్రామీణ ప్రాంతాలో ్ల లబ్ధిపొందే అభ్యర్థులకు తెల్లరేషన్‌కార్డు సహా వార్షిక ఆదాయం రూ.1.50లక్షలు, పట్టణ పరిధిలో రూ.2లక్షలు ఉండాలనేది ప్రాథమిక నిబంధన. బిసిలకు కుల,చేతి వృత్తుల నిబంధన విధించినట్లుగా మైనార్టీ సాయంపై అలాంటి నిబంధనలేవీ విధించలేదు. ప్రస్తుతానికి దరఖాస్తుల స్వీకరణ గడువు విషయమై ఎలాంటి ఆదేశాలు రాలేదు. నియోజకవర్గాన్ని యూనిట్‌గా తీసుకుంటారా? మండలాన్ని యూనిట్‌గా తీసుకుంటారా? అనేది తేలాల్సి ఉంది. ఇప్పటికే బిసి సాయం అభ్యర్థుల ఎంపిక, సర్వే విషయంలో నిమగ్నమై ఉన్న ఎంపిడిఓలు/పురపాలక కమిషనర్లకు బాధ్యతలు అప్పగిస్తారా? కేవలం మైనార్టీ శాఖనే నిర్ణయాత్మకంగా మారుస్తారా అనేది తేలాల్సి ఉంది. ప్రభుత్వం ఆర్థిక సాయం ప్రకటించడం అర్హులైన ఆశలను చిగురింపజేస్తోంది.

## ప్రభుత్వం నిర్ణయం మేరకే..

మైనార్టీ యువతకు స్వయం ఉపాధి పథకంలో రాయితీ రుణాలు ఇచ్చేందుకు 2022 డిసెంబర్, 2023 జనవరి వరకు మైనార్టీ శాఖ దరఖాస్తులు స్వీకరించింది. ఇందులో 80శాతం, 70శాతం రాయితీ పథకాలను నిర్దేశించింది. తాజాగా వచ్చిన ఉత్తర్వుల ప్రకారం పాత అభ్యర్థులనే పరిగణనలోకి తీసుకుంటారా? లేదా? కొత్తగా మళ్లీ అభ్యర్థులను ఎంపిక చేస్తారా? అనేదానిపై అధికారులకే స్పష్టత లేదు. 2023 మార్చి నెలాఖరులోగానే యూనిట్లు కేటాయించాల్సి ఉన్నా జాప్యం జరుగుతూనే ఉంది. అయితే, మైనార్టి రూ.లక్ష ఆర్థికసాయంపై స్పష్టమైన నిబంధనలు రాలేదని, ప్రభుత్వ సూచనలకు అనుగుణంగా లబ్ధిదారుల ఎంపిక చేస్తామని, గతంలో రాయితీ రుణాల కోసం ఎంపిక చేసిన అభ్యర్థులను పరిగణనలోకి తీసుకోవాలా? కొత్తవారిని ఎంపిక చేయాలనేదానిపై నిర్దిష్టమైన నిబంధనలేవీ రాలేదని అధికారులు చెబుతున్నారు.

# తాసిల్దార్‌కు వినతిపత్రం అందజేత



**మోతె, జూలై 31, ప్రభాతవార్త:** మండల గ్రామ పంచాయితీ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె సోమవారం 26వ రోజుకు చేరుకుంది. కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎమ్మార్వోకి మెమోరండం సమర్పించారు. మండల అద్యక్షులు చిట్యాల రవిచంద్ర మాట్లాడుతూ తెలంగాణలో 12,769 గ్రామపంచాయితీలో పనిచేస్తున్న 50 వేల మంది కార్మికులు వేతనాలు పెంచి క్రమబద్ధీకరించాలని జేఏసీ ఆధ్వర్యంలో జూలై 6 నుండి నిరవధిక సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, తన మొండి వైఖరి విడనాడి వెంటనే జేఏసీతో చర్చలు జరపాలని అన్నారు. గత 26 రోజులుగా సమ్మెతో గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రత అస్తవ్యస్తంగా తయారైంది. సపాయి కార్మికులే నిజమైన దేవుళ్లు అని దండం పెట్టిన ముఖ్యమంత్రి కేసీఆర్. పదకొండవ పీఆర్సీ జీవో నెంబర్ 60 ప్రకారం నెలకు 15,600 సిపాయిలకు, కారోబార్, బిల్ కలెక్టర్, ట్రాక్టర్ డ్రైవర్లకు, ఎలక్ట్రిషన్ లకు 19,500 రూపాయలు వేతనం ఇవ్వాలనే వారి న్యాయమైన డిమాండ్‌ను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని అన్నారు. పని భద్రతను హరించే మల్టీపర్పస్ విధానాన్ని జీవో నెంబర్ 51ను సవరించాలి. కార్మికులందరికి ప్రమాదభీమా 10 లక్షలు సాధారణ భీమా ఐదు లక్షలు పోస్ట్ ఆఫీస్‌లో కట్టాలని, పీఎఫ్, ఈఎస్ఐ చట్టాలను వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ కార్మిక సంఘం మండల అద్యక్షులు చిట్యాల రవిచంద్ర, ఉపాధ్యక్షులు పరుశరాములు, తిరుపయ్య, లక్ష్మీనారాయణ, నాగరాజు, కలగాని ఉపేందర్, కుర్ర ఎల్లయ్య, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తీజ్ పండుగ

**మోతె, జూలై 31, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కూడలి గ్రామంలో సోమవారం తీజ్ పండుగను ఆడపడుచులు ఉత్సాహంగా పాల్గొని గ్రామంలోని బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు చేసి గ్రామం సుభిక్షంగా ఉండాలని కోరు కున్నారు. ఈ కార్య క్రమం లో గ్రామసర్పంచ్ పోను గోటి నరసింహారావు గ్రామ పెద్దలు, ఆడపడుచులు తదితరులు పాల్గొన్నారు.



## ఇంచార్జ్ ఎంపిడిఓగా ప్రదీప్



నార్కట్‌పల్లి, జూలై 31 (ప్రభాతవార్త)
నార్కట్‌పల్లి మండల ఎంపిడిఓ యాదగిరి గారు రెండు వారాలు సెలవులో ఉన్నందున సూపరింటెండ్ ప్రదీప్‌కు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించగా ఆయన సోమవారం బాధ్యతలను స్వీకరించారు.

## ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

నార్కట్‌పల్లి, జూలై 31 (ప్రభాతవార్త)



ఎన్నో సంవత్సరాలుగా మండల విద్యార్థులు ఎదురు చూస్తున్న జూనియర్ కళాశాల కలను సాకారం చేయడమే కాకుండా విద్యార్థులకు హాస్టల్ వసతిని కూడా కల్పించిన నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం నూతనంగా ఏర్పాటు చేసిన జూనియర్ కళాశాలలో బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు నడింపల్లి మహేశ్ యాదవ్ ఆధ్వ ర్యంలో ఎమ్మెల్యే చిరుమర్తి చిత్రపటానికి పాలాభిషేకం చేసి తమ ఆనం దాన్ని వ్యక్తం చేశారు. కళాశాల ఏర్పాటుతో నార్కట్‌పల్లి, చిట్యాల, కట్టం గూరు మండలాలోని నిరుపేద విద్యార్థులకు ప్రయోజనకరంగా ఉంటుం దని ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకుని ఉన్నత శిఖరాలకు చేరు కోవాలని మహేశ్ కోరారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు వెంకట్ గౌడ్, యువ నాయకులు నడింపల్లి నరేశ్ యాదవ్, ఉపాధ్యక్షుడు శాంతిరెడ్డి, ఎన్నపల్లి శశిధర్ రెడ్డి, వడ్డెపల్లి నాగరాజు, మంద రవి, హేమంత్, అజయ్, వెంకన్న, సతీష్, నాగరాజు తదితర యువనాయకులు మరియు కళాశాల ప్రిన్సిపల్ , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సీలింగ్ భూమి బాధితుల సమస్యలను పరిష్కరించాలి

నార్కట్‌పల్లి, జూలై 31 (ప్రభాతవార్త)



మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామంలో గల సీలింగ్ భూముల బాధితులకు న్యాయం చేయాలని బాధితులు ప్రభుత్వాన్ని కోరారు. సోమ వారం సీలింగ్ భూమి బాధితులు సుమారు 50 మంది సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశాబ్ది కాలంగా ఎదురుచూస్తున్న సమస్యకు పరిష్కారం దొరకడం లేదని, సాధ్యమైనంత త్వరగా సమస్యలను పరిష్కరించి పట్టాలు మంజూరు చేయాలని సార్వత్రిక ఎన్నికలలోపు సమస్య పరిష్కారం జరగకపోతే మరో ఉద్యమం తప్పదని , ఎవరు సమస్యను పరిష్కరిస్తారో వారికే ఎన్నికల్లో మద్దతు నివ్వాలని తీర్మానం చేశారు.

## విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూడాలి

నార్కట్‌పల్లి, జూలై 31 (ప్రభాతవార్త)



వానాకాలంలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూడాలని విద్యుత్ అధికారులకు నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య సూచించారు. సోమవారం మండల కేంద్రంలో నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాల విద్యుత్ శాఖ అధికారులతో ఆయన సమీక్షా సమా వేశం నిర్వహించి మాట్లాడారు. గ్రామాల్లో నెలకొన్న విద్యుత్ సమస్యలపై స్థానిక ప్రజాప్రతినిధులు తెలియజేసిన సమస్యలపై క్షేత్ర స్థాయిలో పర్యటించి నివేదిక అందజేయాలని , విద్యుత్ సరఫరాలో అంతరాయం, సాంకేతిక కారణాలు లేకుండా చూడాలని ప్రజానీకానికి మెరుగైన విద్యుత్ సరఫరా చేసేలా చూడాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, ఏడిఇ శ్రీకాంత్, సత్యనారాయణ, ఏఈఈ చంద్రశేఖర్, నర్సింహ్మా, రవీందర్ రెడ్డి, కుమార్, సాయి గణేష్, గ్యాబియల్‌లు పాల్గొన్నారు.

## జీపి కార్మికులను పర్మినెంట్ చేయాలి

చింతపల్లి, 31జూలై, (ప్రభాతవార్త)



గ్రామ పంచాయితీ కార్మికుల వేతనాలను19,600ల రూపాయలకు పెంచి పర్మినెంట్ చేయాలని ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చింతపల్లి మండలంలో ఎంపిడిఓ కార్యాలయం ముందు గత 26రోజులుగా సమ్మె చేస్తున్న కార్మికులకు సోమవారం ఆయన మద్దతు తెలిపి మాట్లాడుతూ గత 26రోజులుగా సమ్మె చేస్తున్న వారిపై సవతి తల్లి ప్రేమచూపుతుందని, చాలీచాలని వేతనాలతో కుటుం బాలు గడవక రోడ్డుకెక్కాల్సిన పరిస్థితి వచ్చిందని అన్నారు. పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కరించాలని లేనిఎడల జెఏసి ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడిస్తామని హెచ్చరించారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి 60 నెంబర్ జీవోను అమలు చేయాలని, చనిపోయిన కుటుంబాలలో ఒకరికి ఉదోగ్యం, ఉద్యోగభద్రత, కనీస వేతనం ఇవ్వాలని రాబోయే రోజులలో ఏఐటియుసి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. సమ్మెలో భాగంగా సోమవారం కార్మికులు నోటితో గడ్డితింటూ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ డివిజన్ నాయకులు ఎండి శంషుద్దీన్, వట్టికోటి శ్రీకాంత్, జిపి సంఘం మండల కార్యదర్శి మాడుగుల సైదులు, జనార్ధన్, రాములమ్మ, లింగమ్మ, యాదయ్య, శాంతమ్మ, అంజయ్య, లక్ష్మమ్మ, వెంకటయ్య, శ్రీశైలం, కృష్ణయ్య, రాములు, బిక్కమ్మ, మంజుల, భారతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ కార్యనిర్వాహక సభ్యులుగా రమావత్ శ్రీనునాయక్

మర్రిగూడ, జూలై 31 (ప్రభాతవార్త)
కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ కార్యనిర్వాహక సభ్యులుగా మండలానికి చెందిన రమావత్‌నాయక్‌ను ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తేజావత్ బెల్లయ్యనాయక్ నియమిస్తూ సోమవారం నియామక ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా రమావత్ శ్రీనునాయక్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు బెల్లయ్యనాయక్, రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేయాలి

మర్రిగూడ, జూలై 31 (ప్రభాతవార్త)
రైతులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేయాలని, రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ ఏకకాలంలో చేయాలని గిరిజన విద్యార్థి సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు మేఘావత్ చందునాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఏకకాలంలో రైతులకు లక్ష రూపాయలు రుణమాఫీ చేయాలని తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు.

## 26వ రోజుకు చేరిన పంచాయతీ కార్మికుల దీక్షలు

బీబీనగర్, జూలై 31 (ప్రభాతవార్త)




గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన సమస్యలపై ప్రభుత్వం స్పందించాలని గ్రామ పంచాయతీ వర్కర్స్ అధ్యక్షులు పైళ్ల గణపతిరెడ్డి, సిఐటియు మండల కన్వీనర్ గాడి శ్రీనివాస్‌లు డిమాండ్ చేశారు. కార్మికులు చేపట్టిన దీక్షలు సోమవారం నాటికి 26వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల పట్ల సానుకూలంగా స్పందించి వారి న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని, లేని పక్షంలో ఉద్యమాలను మరింత ఉదృతం చేస్తామన్నారు. అనంతరం ఎంపిఓ, ఎంపిడిఓలకు వినతిపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిపి రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ, జిపి జిల్లా కార్యదర్శి గడ్డం ఈశ్వర్, పాశం బాలయ్య, వందన, బండి మల్లేశం, సిలివేరు రమేష్, రామారావు, మల్లేశం, అండాలు, గోవింద్, సుద, హంస, బానోతు వెంకన్న, పొట్ట రవి, స్వామి, నర్సమ్మ, ఉట్ల లింగమ్మ తదితరులున్నారు.

## మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

చిట్యాల, జూలై 31 (ప్రభాతవార్త)



తమతో పాటు చిన్ననాడు చదువుకున్న తోటి మిత్రునికి ఆనాటి మిత్రులు ఆర్థిక సహాయం అందజేశారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1998-99 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న మిత్రులు తమ తోటి మిత్రుడు ముశం లక్ష్మీనారాయణ కుమారుడు కార్తీక్ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకుని రూ. 22,600 జమ చేసి సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో జ్ఞ్రిపోతుల సత్యనారాయణ, బడుగు శివకుమార్, పొలాస కన్నయ్య, చారి, మాస నరేష్, ఉపేందర్‌రెడ్డి, ఎండి అబ్దుల్ ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ జిమ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే పైళ్ల

బీబీనగర్, జూలై 31 (ప్రభాతవార్త)



బీబీనగర్ మండలం రాయపాడు గ్రామంలోని శివాలయ నిర్మాణానికి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సోమవారం శంఖుస్థాపన చేశారు. అనంతరం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, జెడ్పీటిసి గోళి ప్రణీత పింగల్‌రెడ్డి, మండల రైతు కో-ఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి తదితరులున్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

నార్కట్‌పల్లి, జూలై 31 (ప్రభాతవార్త)
పేద తల్లిదండ్రులు తమ ఆడపిల్లలకు చేసే పెళ్ళిళ్లకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం అందజేసే కళ్యాణలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులు 45 మందికి నేడు మండల కేంద్రంలోని రైతు వేదికలో స్థానిక శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య , జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డిల చేతుల మీదుగా పంపిణీ చేయనున్నట్లు స్థానిక తహశిల్దార్ ఒక ప్రకటనలో తెలిపారు.

## గ్రామ పంచాయతీ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలి : బిఎస్పి

చౌటుప్పల్, జూలై 31 (ప్రభాతవార్త)



రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీ కార్మికులు తమ న్యాయమైన సమస్య లపై చేపట్టిన దీక్షలకు ప్రభుత్వం సానుకూలంగా వ్యవహరించాలని బిఎస్పి నియోజవ కర్గ ఇంచార్జీ అందోజు శంకరాచారి డిమాండ్ చేశారు. కార్మికుల ఆందోళన కార్యక్రమాలకు బిఎస్పి రాష్ట్ర కన్వీనర్ ఆర్ఎస్. ప్రవీణ్‌కుమార్ ఆదేశాల మేరకు సోమవారం కార్మికులకు సంఘీబావంగా పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించిన అనంతరం ఆర్డిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న సిబ్బందిని పర్మినెంట్ చేసి వారికి న్యాయమైన కనీస వేతనాలను అమలు చేయాలన్నారు. అర్హులైన వారికి పదోన్నతులు కల్పించాలన్నారు. బిఎస్పి నాయకులు అర్జున్, నర్సింహా, లింగస్వామి, విజయ్, నర్సింహా, దానయ్య, రమేష్ తదితరులున్నారు.

# గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తహసీల్దార్‌కు వినతి

*మునగాల, జూలై 31 (ప్రభాతవార్త*

సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామపంచాయితీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె 26వ రోజుకు చేరింది. సోమవారం గ్రామ పంచాయితీ కారి ్మకులు తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తహసీల్దార్ జవహర్‌లాల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూరి స్వరాజ్యం మాట్లా డుతూ గ్రామపంచాయితీ కార్మికుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్క రించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత 26 రోజులుగా కార్మికులు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమన్నారు. కార్మికు లందరిని రెగ్యులర్ చేయడంతో పాటు జీవో 60 ప్రకారం వేతనాలు అమలు చేయాలని, మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయడంతో పాటు కారో బార్, బిల్ కలెక్టర్‌లను సహాయ కార్యదర్శులుగా గుర్తించాలన్నారు. కార్మికు లకు పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద భీమా సౌకర్యంతో పాటు హెల్త్ కార్డు లు మంజూరు చేయాలన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి కార్మి కుల సమ స్యలు పరిష్కరించాలని లేని పక్షంలో సమ్మెను మరింత ఉదృతం చేస్తా



మన్నారు. ఈ కార్యక్రమంలో బండారు గురవమ్మ, మరియమ్మ, పార్వతి, రాములమ్మ, మౌనిక, మామిడి వెంకన్న, శ్రీను, రఘు, బజారు, ముత్తయ్య, వీరబాబు, వీరయ్య, సైదులు, నాగరాజు, సీతారాములు, వస్రాం, రమేష్, సాగర్, గ్రామపంచాయితీ కార్మికులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతి

*అనంతగిరి, జూలై 31 (ప్రభాతవార్త*

సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామపంచాయితీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె 26వ రోజుకు చేరింది. సోమవారం గ్రామ పంచాయితీ కారి ్మకులు తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తహసీల్దార్ సంతోష్ కిరణ్, ఎంపిడివో విజయశ్రీ, ఎంపీవో జగదీష లకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మండల గ్రామ పంచా యితీ కార్మికుల యూనియన్ భాధ్యు ్యలు మాట్లాడుతూ గ్రామ పంచాయితీ కార్మికుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. గత 26 రోజులుగా కార్మికులు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమన్నారు. కార్మికులందరిని రెగ్యులర్ చేయడం తో పాటు జీవో 60 ప్రకారం వేతనాలు అమలు చేయాలని, మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయడంతో పాటు కారోబార్, బిల్ కలెక్టర్‌లను



సహాయ కార్యదర్శులుగా గుర్తించాలన్నారు. కార్మికుల కు పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద భీమా సౌకర్యంతో పాటు హెల్త్ కార్డులు మంజూరు చేయాలన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని లేని పక్షంలో సమ్మెను మరింత ఉదృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ కార్మికులు పాల్గొన్నారు.

# అధిక ధరలు వసూలు చేస్తున్న దుకాణాలపై చర్యలు తీసుకోవాలని వినతి

*కోదాడ రూరల్, జూలై 31 (ప్రభాతవార్త*



ప్రభుత్వ నిబంధనల మేరకు ఎమ్మార్పీ ధరలకు విక్రయించాల్సి న వరి విత ్తనాలను అధిక ధరలకు విక్రయిస్తున్న సదరు దుకాణాలపై చర్యలు తీసుకోవాలని తెలుగు రైతు సంఘం నల్లగొండ పార్లమెంట్ నియోజక వర్గ మాజీ అధ్యక్షుడు కొల్లు వెంకటేశ్ ్వరరావు సోమవారం వ్యవ సాయశాఖ అధికారిణి పాలెం రజినికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ జీనెక్స్ కంపెనీకి చెందిన వరి విత్తనాలు కావాలని పట్టణంలోని రాజ్యలక్ష్మి ఫెర్టిలైజర్ దుకాణంలో కొనుగోలు చేసేందుకు వెళ్లగా 10 కెజిల ప్యాకెట్‌ను ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా రూ. 1250 చొప్పున విక్రయిస్తున్నట్లు తెలిపారు. ఇదేమిటని ప్రశ్నించగా విత్తనాలు ఎక్కడా అందుబాటులో లేకపోవడంతో సదరు దుకాణదారుడు అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు ఆయన తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించి అధిక ధరలకు విక్రయిస్తున్న దుకాణదారుడిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను కోరారు.

# గ్రామపంచాయితీ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలి

*మునగాల, జూలై 31 (ప్రభాతవార్త*



రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయితీ కారి ్మకులు చేపట్టిన నిరవధిక సమ్మె 26వ రోజుకు చేరింది. సోమవారం మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యా లయం ముందు గ్రామ పంచా యితీ కార్మికులు తమ న్యాయ మైన సమ స్యలు పరిష్కారమయ్యేంత వరకు సమ్మెను కొనసాగిస్తామని ముక్తకంఠంతో నినదించారు. తమ సమస్యల పరిష్కారం కోసం గత 26 రోజులుగా సమ్మె చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం నేటికీ కార్మిక సంఘ నాయకులతో చర్చించక పోవడం చాలా భాదాకరమన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీ నర్ బచ్చలకూరి స్వరాజ్యం, గ్రామపంచాయితీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు లంజపల్లి నాగార్జున, పంచాయితీ కార్మికులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తున్న సీసీ కెమెరాలు

*కోదాడ టౌన్, జూలై 31 (ప్రభాతవార్త*



నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకపాత్ర పోషిస్తు ్నాయని కోదాడ డిఎస్పీ ప్రకాష్‌యాదవ్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక డిఎస్పీ కార్యా లయంలో సీసీ కెమెరాల నిర్వహణ, మరమ్మత్తుల గురించి సీసీ కెమెరాల సొసైటీ ప్రెసిడెంట్ భరత్‌రెడ్డి, అడ్వయిజరీ మెంబర్లు జాస్తి సుబ్బారావు, శ్రీపతి రెడ్డి, మేళ్లచెరువు కోటేశ్వరరావు, కొమరగిరి రంగారావులతో చర్చిం చారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో పట్టణంలో గతంలో ఎనో ్న రకాల నేరాలను చేధించి నేరస్తులను పట్టుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం పట్టణంలో ఉన్న సీసీ కెమెరాల నిర్వహణ, మరమ్మత్తుల విషయ ంలో తక్షణం తదుపరి చర్యలు తీసుకుని ఇప్పటి వరకు ఉన్న సీసీ కెమెరాలతో పాటు మరి కొన్నింటిని అదనంగా అమర్చవలసి ఉందని, పనిచేయని సీసీ కెమెరాలను తక్షణం మరమ్మత్తులు చేయించి వాటిని సరైన స్థితిలో ఉంచాల్సి న అవసరం ఉందని చర్చించారు. ఈ సమావేశంలో పట్టణ ఇన్‌స్పెక్టర్ టి. రాము పాల్గొన్నారు.

# మైనార్టీల సంక్షేమానికి కృషి

*నడిగూడెం, జూలై 31 (ప్రభాతవార్త*

ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి పలు పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందని రాష్ట్ర బిఆర్ఎస్ విభాగం మైనార్టీ విభాగం నాయకులు ఎస్‌కె ఖలీల్ అహ్మద్ అన్నారు. ముస్లిం, మైనార్టీలకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందించేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల హర్ ్షం వ్యక్తం చేశారు. ఇప్పటికే మైనార్టీ గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి మైనార్టీ విద్యార్థుల అభ్యున్నతికి ప్రభుత్వం పాటుపడుతుందన్నారు. షాదీముబారక్, మసీదుల నిర్మాణం తదితర అభివృద్ది పథకాలను అమలు చేస్తున్న ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికై లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందించేందుకు ఉత్తర్వులు జారీ చేయడం పట్ల ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.




# ఈ నెల 2న రెడ్‌క్రాస్ ఎన్నికలు

*కోదాడ రూరల్, జూలై 31 (ప్రభాతవార్త*

కోదాడ రెడ్‌క్రాస్ డివిజన్ నూతనంగా ఏర్పడిన సందర్భంగా ఆగస్టు 2వ తేదీన కోదాడ డివిజన్ ఎన్నికలు జరగనున్నట్లు కోదాడ ఆర్ ్డవో సూర్యనారాయణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగే ఎన్నికల్లో కోదాడ డివిజన్‌లో ఉన్న రెడ్‌క్రాస్ సభ్యులు తప్పకుండా హాజరు కావాలని వారు తెలిపారు.

# దాడి చేసినందుకు కేసు నమోదు

*నడిగూడెం, జూలై 31 (ప్రభాతవార్త*

మండలంలోని బృందావనపురం గ్రామానికి చెందిన పుట్ట రామాంజనేయులు అతని బంధువులు అదే గ్రామానికి చెందిన పోతురాజు నాగేశ్వరరావు ఇంటిపై దాడి చేసి ఇంట్లోని వస్తువులను ధ్వంసం చేసినందుకు గాను సోమవారం విచారణ జరిపి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఎం. ఏడుకొండలు తెలిపారు. రామాంజనేయులు, నాగేశ్వరరావు కుమార్తె, కుమారుడు ప్రేమవివాహం విషయంలో వాదోపవాదాలు జరిగాయి. ఈ క్రమంలో రామాంజనేయులు నాగేశ్వరరావు ఇంటిపై దాడి చేసి వస్తువులను ధ్వంసం చేసినందుకు గాను విచారణ జరిపి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# పోస్టల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

*చౌటుప్పల్, జూలై 31 (ప్రభాతవార్త*



పోస్టాఫీసు సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్‌పిఎం శివరామకృష్ణ అన్నారు. చౌటుప్పల్‌లో మార్కండేక కాలనీలో ఉన్న సబ్ పోస్ట్ ఆఫీసును జాతీయ రహదారిపై ఫైలాన్ పార్కు ఎదురుగా ఉన్న జెల్లా కాంప్లెక్స్‌లోకి మార్చగా సోమవారం ఆయన ప్రారంభించారు. మండల ప్రజలు పోస్టాఫీసు కార్యాలయ మార్పును పరిగణలోకి తీసుకుని కార్యాలయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రాజు, మసూద్, క్రిష్ణ, షబ్బీర్ తదితరులున్నారు.

# పంటల తనిఖీ, రైతులకు సూచనలు

*నార్కట్‌పల్లి, జూలై 31 (ప్రభాతవార్త*



పత్తి మరియు వరి చేలలో చేపట్టవలసిన అంతర కృషి మరియు ఎరువుల యాజమాన్యం గురించి చేపట్టవలసిన మెలకువల గురించి మండలంలోని ఔరవాణి గ్రామ రైతులకు వ్యవసాయ అధికారులు వివరించారు. గ్రామంలో పంటల నమోదు, తనిఖీలో భాగంగా వారు గ్రామంలో పర్యటించి వివిధ అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంఈఓ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌లోకి జోరుగా వలసలు : ఎమ్మెల్యే రవీంద్రకుమార్

## ..అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారు

దేవరకొండ,31జూలై,(ప్రభాతవార్త): దేవరకొండ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్ అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం చందంపేట మండలం చిత్రియాల గ్రామానికి చెందిన 20కుటుంబాలు ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ గూటికి చేరారు.వారికి ఆయన గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలవల్ల వివిధ పార్టీలనుండి బిఆర్ఎస్ పార్టీలోకి జోరుగా వలసలు కొనసాగుతున్నాయని అన్నారు. గ్రామ పంచాయతీల అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం కృషి



చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ చందంపేట మండల అధ్యక్షుడు మత్యాల సర్వయ్య,రైతుబంధు అధ్యక్షుడు బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, దొందేటి మల్లారెడ్డి, బోయపల్లి రాములుగౌడ్, అప్పల రామలింగం, గుండె వెంకటయ్య, ఎరుకలి సత్యనారాయణ, నల్లగంటి కొండల్ ,తదితరులు పాల్గొన్నారు.

# అండర్ డ్రైనేజీ పనులు ప్రారంభం

కొండమల్లేపల్లి, జూలై 31 ప్రభాతవార్త

సిఎం కెసిఆర్ హయాంలో తండాల స్వరూపమే మారిపోయిందని సర్పంచ్ రమావత్ రాజేశ్వరి దీప్లానాయక్ అన్నారు. సోమవారం మండల పరిధి లోని గౌరికుంట తండా గ్రామపంచాయితీలో ఎస్‌డిఎఫ్ నిధులు రూ.5 లోల అండర్ డ్రైనేజీ పనులకు కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చాక గ్రామాలతో పాటు తండాల రూపురేఖ మారి అండర్ డ్రైనేజీ, పట్టిరోడ్ల పోయి సిసిరోడ్లకు కళకళలాడుతున్నాయన్నారు. ఈకార్యక్రమంలో సంఘసాద్ బావోజీ, ఉపసర్పంచ్ రమావత్ కృష్ణ, మోతీలాల్ నాయక్, రాజేందర్, సంతోష్ పాల్గొన్నారు.

# తల్లిపాల వారోత్సవాలు

కొండమల్లేపల్లి, జూలై 31 ప్రభాతవార్త

బిడ్డకు తల్లిపాలు బిడ్డకు ఆరోగ్యకరమని సిడిఎస్ ప్రాజెక్టు అధికారి సరళ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తల్లిపాల వారోత్సవాలను ర్యాలీ నిర్వహించి అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణీలకు, బాలింతలకు తల్లిపాల ప్రాము ఖ్యత గురించి అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆమె మాటా ్లడుతూ అప్పుడే పుట్టిన బిడ్డకు గంటలోపే తల్లి ముర్రపాలు పట్టించాలని అందులో పోషకాల అధికంగా ఉంటాయని అన్నారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తల్లీబిడ్డలకు 6నెలల వరకు తల్లిపాలే పట్టించాలని ఆతర్వాతే అనుబంధ ఆహారం పెట్టాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ తిప్పర్తి రాధ, అంగన్‌వాడీ టీచర్ కొట్ల శోభ, తల్లులు, గర్భిణీలు, బాలింతలు, మహిళలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య చేతుల మీదుగా ఎల్ఓసి అందజేత

కేతేపల్లి, జూలై 31, (ప్రభాతవార్త):



కేతేపల్లి మండల కేంద్రానికి చెందిన భువనగి రేణుక అనారోగ్యం కారణంగా అత్యవసర చికిత్స నిమిత్తం సిఎం సహాయ నిధి పథకం ఎల్ఓసి ద్వారా మంజూరైన రూ. 2లక్షల 50వేల ఎల్ఓసి పత్రాన్ని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు నకిరేకల్ క్యాంప్ కార్యాలయంలో అందజేయడం జరిగింది.

# నాగార్జున సాగర్ జలాశయ నీటిమట్టం

నాగార్జునసాగర్, జూలై 31 (ప్రభాతవార్త):

నాగార్జునసాగర్ జలాశయం నీటిమట్టం రోజురోజుకు తగ్గుతుంది. ఎగువ ప్రాజెక్టులపై ఉన్న నదులు నిండితే సాగర్‌కు నీటి రాక కొనసాగుతుంది. సోమవారం సాయంత్రానికి 590 అడుగులకు గాను 515.00 అడుగులు 140.3150 టిఎంసిలకు సమానంగా ఉన్నది. కుడి కాలువకు, ఎడమ కాలు వకు నీటి విడుదల లేదు. ఎస్ఎల్‌బిసికి 1350 క్యూసెక్కులు, మొత్తం నీటి విడుదల 1350 క్యూసెక్కులుగా ఉన్నది.శ్రీశైలం పూర్తిస్థాయి నీటి మట్టం 885 అడుగుల గాను శనివారం సాయంత్రానికి 849.80 అడుగులుకాగా అది టిఎంసిలలో 79.6340కు సమానం.

# బుద్ధవనాన్ని సందర్శించిన ప్రొఫెసర్ హరగోపాల్

నాగార్జునసాగర్, జూలై 31, (ప్రభాతవార్త):



ప్రపంచ పర్యాటక కేంద్రమైన బుద్ధవనాన్ని పౌరహక్కుల నేత ప్రొఫెసర్ హరగోపాల్ సోమవారం కుటుంబ సమేతంగా సందర్శించారు. వీరికి బుద ్ధవనం అధికారులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారికి బుద్ధవనం డిజైనర్ శ్యాంసుందర్ జాతకవనం, ధ్యానవనం, సింహల బుద్ధుడు తదితర విషయాలను ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో నరసింహ రావు, విష్ణువర్ధన్, సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా

## ...నేనావత్ కిషన్ నాయక్

దేవరకొండ,31జూలై,(ప్రభాతవార్త): మండలంలోని కర్నాటిపల్లి గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకుడు చిత్రం రమేష్ మాతృమూర్తి పార్వతమ్మ గత నెలరోజుల క్రితం అనా రోగ్యంతో బాధపడుతూ హైద్రాబాద్‌లో చికిత్స పొంది,తిరిగి తన స్వగ్రామానికి వచ్చిన పార్వతమ్మను సోమవారం టిపిసిసి సభ్యులు, అఖిల భారత ఆదివాసి జాతీయ కాంగ్రెస్ కోఆర్డినేటర్ నేనావత్ కిషన్ నాయక్ సోమవారం పరామర్శించి,50వేల రూపాయల ఆర్థిక సహాయం అంద ్జేశారు. ఈ సందర్భంగా ఆయన కిషన్ నాయక్ మాట్లాడుతూ కష్టకాలంలో ఉన్న ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి అండుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు. ఆయన వెంట ఇమ్రాన్, అంగోతు రమేష్, సంతోష్ నాయ



క్, కేతావత్ శ్రీధర్ సింగ్,జైపాల్‌నాయక్, చిత్రం మహేష్,శివ, మనో హర్ గౌడ్, ఖాజా, నేనావత్ లక్ష్మణ్, సైదులు,బాలు,యాదయ్య, చలమంద, శ్రీను, సురేష్ నాయక్, వెంకట్,తదితరులు ఉన్నారు.

# నెల రోజుల్లోనే ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రారంభం : ఎమ్మెల్యే కూసుకుంట్ల

సంస్థాన్‌నారాయణపురం, జూలై 31 (ప్రభాతవార్త



గిరిజనుల సంక్షేమమే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. నారాయణపురం మండలకు కేటాయించిన ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు కోసం సోమవారం పట్టణంలోని పలు భవనాలను ఆయన సందర్శించి పరిశీలించారు. అన్ని సదుపాయాలు కలిగిన భవనాన్ని ఎంపిక చేయడం జరుగుతుందని, నెల రోజుల వ్యవధిలోనే పాఠశాలను ప్రారంభించుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి వీరమల్ల భానుమతి వెంకటేశంగౌడ్, సింగిల్‌విండో చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, వైస్ ఎంపిపి అంగోతు రాజు నాయక్, వావిళ్లపల్లి సర్పంచు జక్కల్ పాపయ్య, ఎంపిటిసి దోటి జంగయ్య, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కత్తుల లక్ష్మయ్య తదితరులున్నారు.

# దేవసాని శిశుపాల్‌రెడ్డి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన జానారెడ్డి

పెద్దవూర, జూలై 31 (ప్రభాతవార్త):

మండలంలోని పర్వేదుల గ్రామానికి చెందిన దేవసాని శిశుపాల్‌రెడ్డి పార్థివ దేహానికి సోమవారం మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి మనోధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీవైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, రమావత్ శంకర్‌నాయక్, సాగర్‌రెడ్డి, వినయ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రెండు బైకులు ఢీ ఒకరికి తీవ్ర గాయాలు

గుర్రంపోడ్, జూలై 31, (ప్రభాతవార్త):



గుర్రంపోడ్ మండల పరిధిలో గల పాల్వాయి గ్రామం శివారులో గల గుమ్మడవెల్లి దగ్గరలో రెండు బైకులు ఢీకొని ఇద్దరికి తీవ్రగాయాలు అయ్యాయి. పాల్వాయి గ్రామస్తుడు మరియు గుడిపల్లి గ్రామస్తులైన ఎర్రోళ్ళ వెంకన్న కొండమల్లేపల్లి నుండి తిరిగి తమ గ్రామాలకు వచ్చే మార్గంలో ఎదురుగా వచ్చే వాహనం లైటు కారణంగా చూసుకోకుండా ముందల ఉన్న బైక్‌ని ఢీకొట్టడం జరిగింది. సమయంలో అక్కడికి వచ్చిన జనాలు అంబులెన్స్‌కి ఫోన్ చేసి దానిలో ఇద్దరిని దగ్గరలో గల దేవరకొండ హాస్పిటల్‌కు పంపించారు.

# పండ్ల తోటల పెంపకానికి ప్రభుత్వం ప్రోత్సాహం

## - ఎంపిపి కర్నాటి స్వామియాదవ్

మునుగోడు జూలై 31 (ప్రభాతవార్త



పండ్ల తోటల పెంపకానికి బిందు సేద్య పరికరాలకు ఉద్యానశాఖ ద్వారా ప్రభుత్వం ప్రోత్సాహకం ఇస్తు రాయితీ అందించనుందని ఎంపిపి కర్నాటి స్వామియాదవ్ అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని రైతు వేదికలో ఉద్యానశాఖ ద్వారా రైతు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార క్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిపి కర్నాటి సా ్వమియాదవ్ పాల్గొని మాట్లాడుతూ 5 ఎకరాలలోపు ఉన్న షెడ్యూల్ కులాలు, తెగలు, చిన్న, సన్నకారు రైతులకు గ్రామీణ ఉపాధి ఉద్యానశాఖ ద్వారా పండ్ల తోటల పెంపకానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. రైతులకు రాయితీపై మొక్కలు బిందు సేద్య పరికరాలు అందించబుడుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంత నిరుపేద రైతులే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఆర్.భాస్కర్ మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ మార్పులు, పరిస్థితులు, ఆరోగ్య సంరక్షణ, డెంగ్యు, కరోనా పలు రకాల వైరస్‌ల వలన కలిగే అనారోగ్య లక్షణాలు సంరక్షణకు, రోగనిరోధక శక్తి పెరగాలంటే డ్రాగన్ ఫ్రూట్, జామ, నిమ్మ, సీతాఫలం, సపోటా, పనస తదితర మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలను, అంతర పంటలుగా కూరగాయలను సాగు చేయాలని సూచించారు. ఈ కార్య క్రమంల ఎంపిఓ సుమలతరెడ్డి, ఏపిఓ శ్రీను, వివిధ గ్రామాల ఏఈవోలు, పంచాయితీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, రైతులు పాల్గొన్నారు.

# స్కూల్ స్వీపర్లను రెగ్యులర్ చేయాలి

**- హైకోర్టు ఉత్తర్వులు అమలు చేయాలి**

**- తుమ్మల వీరారెడ్డి**

*నల్లగొండటౌన్ జూలై 31 ప్రభాతవార్త*



జిల్లా పరిషత్, మండల పరిషత్ స్కూళ్లలో 50 నుండి 60 సంవత్సరాలుగా పని చేస్తూ దుర్భరమైన జీవితాలు గడుపుతున్నారని వారిని వెంటనే పర్మినెంట్ చేయాలని సీఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 33 రోజుల రిలే నిరాహార దీక్షల సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఇస్తున్న ఏ జీవోకు సంబంధం లేకుండా నెలకు రూ.1623 వేతనం చెల్లించుటకు ప్రభుత్వం సిగ్గుపడటం లేదని అన్నారు.ఆం ధ్ర పాలకులతో తెలంగాణకు అన్యాయం జరిగిందని ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జరిగిన అనేక ఉద్యమాలలో స్కూల్ స్వీపర్లు కూడా సమానంగా పాల్గొన్నారని గుర్తు చేశారు. మన ఊరు, మన బడి అని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కొన్ని స్కూళ్లను ఎంపిక చేసింది అందులో బడి ఊడ్చి నీళ్ల పెట్టే వారిని, గంట కొట్టేవారిని, మరుగు దొడ్ల శుభ్రం చేసే వారిని నియమించలేదు. స్వీపర్లు ఉన్న దగ్గర ఇవన్నీ పనులు వారి చేత చేయిస్తున్నారని అన్నారు. ఎన్ని పనులు చేసినా పట్టించుకునే పరిస్థితి లేకుండా పోయిందని అన్నారు. సీఐటియు జిల్లా అధ్యక్షులుచినపాక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ స్కూల్ స్వీపర్లం దరినీ బేషరతుగా రెగ్యులర్ చేయాలని, స్వీపర్లం దరికీ కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 61 సంవత్సరాలు నిండిన వారికి జివో .నెం.45 ప్రకారం రూ.15 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలి, నెలకు రూ.10,500లు పెన్షన్ ఇవ్వాలని కోరారు. సుప్రీం కోర్టు తీర్పులను అనుసరించి సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి. అన్ని పాఠశాలల్లో స్వీపర్లను నియామకాలు చేప ట్టాలి. సర్వీస్‌లో ఉండి చని పోయిన వారికి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్య క్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, పంచాయితీరాజ్ స్కూల్ స్వీపర్ల యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షులు పనస నర్సింహగౌడ్, ప్రధాన కార్యదర్శి ఎండి.హనీఫ్, మహిళ అధ్యక్షురాలు పూలమ్మ, నాయకులు ఎల్లయ్య, లింగయ్య, వెంకటనారాయణ, సోమ లింగమ్మ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసిని రక్షించాలి, కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**-నెల్లికంటి సత్యం, సిపిఐ జిల్లా కార్యదర్శి**

**- సిపిఐ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం**

*నల్లగొండటౌన్ జూలై 31 ప్రభాతవార్త*



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల మూలంగా ఆర్టీసి మనగాడే ప్రమాదంగా ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లి కంటి సత్యం అన్నారు. సోమవారం ఆర్టీసిని రక్షించండి, ప్రైవేటీకరణను ఆపాలి అని సిపిఐ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నెల్లికంటి సత్యం మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగసంస్థలను పూర్తిగా ప్రైవేటీకరణ చేస్తూ అదాని, అంబానీలకు ధారాదత్తం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం అడుగుజాడల్లోనే రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రయాణం చేయడం దురదృష్టకరం. ఒక పక్క బిజెపి విధానాన్ని నిరసిస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం ఈ రాష్ట్ర ంలో ప్రభుత్వరంగ సంస్థలను కాపాడాలని ఆర్టీసిని బలోపేతం చేసే దిశగా ఈ ప్రభుత ్వం ప్రయాణిం చాలని, ఆర్టీసి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆర్టీసిలో యూనియన్లను పునరుద్ధరణ చేసి ప్రజాస్వామి పరిపాలన సాగించే దిశగా పాలకవర్గాలు ఉండాలన్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కె.ఎస్.రెడ్డి అధ్యక్షత వహించగా సిపిఎం సీనియర్ నాయకులు మల్లేపల్లి ఆదిరెడ్డి, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిన్నపాక లక్ష్మీనారాయణ, ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.నగేష్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎల్.శ్రావణ్‌కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బొల్గూరి నర్సింహ, ఎస్‌డబ్ల్యుఎఫ్ నాయకులు కె.నరసింహ, ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఏం.రెడ్డి, మహిళ సమాఖ్య జిల్లా కన్వీనర్ రమ, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి టి.వెంకటేశ్వర్లు, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బరిగెల వెంకటేష్, లెనిన్, ఆర్టీసి నాయకులు శ్యామ్‌సుందర్, సిహెచ్. శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నార్ని గ్రూపు నిర్వాహకులపై దేశద్రోహం కేసు నమోదు చేయాలి

*బీబీనగర్, జూలై 31 ప్రభాతవార్త*



రైతులను మోసం చేసిన నార్ని ఎస్టేట్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకుంటూ వారిపై దేశద్రోహం కేసు నమోదు చేయాలని నార్నె ఎస్టేట్ భూ ఆక్రమణ సాధన సమితి అఖిలపక్షం నాయకులు డిమాండ్ చేశారు. అఖిల పక్షం ఆధ్వర్యంలో సోమవారం నార్ని భూ ఆక్రమణపై కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌కు వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ బీబీనగర్ మండలంలోనే కాకుండా రాష్ట్రం, దేశంలో ఉన్న భూ బాధితులను ఏకం చేసి ఉద్యమాలను సంఘటితం చేస్తామన్నారు. దేశ రక్షణలో నిమగ్నమైన జవాన్ల భూములను, రైతులు, ప్రభుత్వ భూములను మోసపూరితంగా స్వాధీనం చేసుకున్న నార్ని యజమాని రంగారావు, ఆయన మనవడు గోకుల్ పై దేశద్రోహం కేసు నమోదు చేసి వారి వారి భూములను ఇప్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నార్ని ఎస్టేట్ భూ ఆక్రమణ సాధన సమితి కన్వీనర్ పంజాల సురేష్‌గౌడ్, బిజెపి మండల అధ్యక్షులు సుర్కంటి జంగారెడ్డి, చింతల లక్ష్మీనారాయణ, పొట్ట నవీన్, సామల ప్రవీణ్‌రెడ్డి, తాళ్ల వెంకటేశం, పంజాల సదానందగౌడ్, గోద శ్రీశైలం, తుంపెల్లి రవికుమార్‌రెడ్డి, గాడి శ్రీనివాస్, మంద కిరణ్‌కుమార్ తదితరులున్నారు.

# కార్మికుల సమ్మెకు సంఘీభావం తెలిపిన మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి

*సంస్థాన్‌నారాయణపురం, జూలై 31 ప్రభాతవార్త*



జుగ్రామాల్లో కార్మికుల సమస్యల మూలంగా పారిశుధ్యం పడకేసినా ప్రభుత్వంలో చలనం లేదని మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆరోపించారు. గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె శిబిరం సోమవారం నాటికి 26 రోజుకు చేరగా, దీక్షా శిబిరాన్ని సందర్శించి కార్మికుల ఆందోళనకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ తెలంగాణను తెచ్చుకుంది పేద ప్రజల కోసమనే కానీ కేసీఆర్ కుటుంబం కోసం కాదన్నారు. పంచాయతీ కార్మికుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దోనూరి వీరారెడ్డి, నోముల మాదవరెడ్డి, ముద్దంగుల నరసింహ, దూడల భిక్షం, సూరపల్లి శివాజీ, ఉప్పల లింగస్వామి, కరంటోతు భిక్షపతి నాయక్, ఆత్కూరి గిరి, సుర్వి రాజుగౌడ్ తదితరులున్నారు.




# నూతన డిఎస్పీని కలిసిన కేశవులు

*నల్లగొండటౌన్ జూలై 31 ప్రభాతవార్త*



నల్లగొండ నూతన డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన మామిళ్ల శ్రీధర్‌ను సమాచార హక్కు పరిరక్షణ సమితి జాతీయ చైర్మన్ డాక్టర్ బొమ్మలబోయిన కేశవులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసిస్వాగతం పలికారు. శాంతి భద్రతల పరిరక్షణకు తమ వంతు సహకారం అందజేస్తామని డిఎస్‌పికి కేశవులు తెలిపారు.

# డబ్బా పాలు వద్దు..తల్లిపాలు ముద్దు

*చింతపల్లి,31జూలై,(ప్రభాతవార్త):*



డబ్బా పాలు వద్దు తల్లిపాలు ముద్దు అనే నినాదం కావాలని విటినగర్ ఐసిడిఎస్ సూపర్వైజం జ్ఞానేశ్వరి అన్నారు. తల్లిపాల వారోత్సవాలలో భాగంగా సోమవారం విటినగర్ సెక్టార్ లెవెల్‌లో ఆమె ఆధ్వర్యంలో ముర్రుపాల ప్రాధాన్యత గురించి తల్లులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తల్లిపాలు ప్రారంభ్యత బిడ్డ పుట్టిన గంటలోపే ప్రారంభించాలన్నారు. పిల్లలకు వ్యాధి నిరోధకశక్తి పెరిగి సంపూర్ణ ఆరోగ్యంతో జీవించడానికి తల్లిపాలు ఎంతగానో దోహదపడతాయని చెప్పారు. బిడ్డ పుట్టిన మొదటి గంటలోనే తల్లి పాలు పట్టించాలని, మొదటి ఆరు నెలల వయసు వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలన్నారు. ఆరు నెలల మీదట అనువైన కుటుంబ ఆహారంతో పాటు తల్లిపాలు రెండు సంవత్సరాల వయసు వరకు లేదా ఆపైన వీలైనంత ఎక్కువ కాలం ఇప్పించడం సరైన పోషక విధానం అని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్లు, ఐకెపి , అంగన్వాడీ సిబ్బంది, తల్లులు ,తదితరులు పాల్గొన్నారు.

# రహీంఖాన్‌గూడలో పౌర హక్కులపై సదస్సు

*బీబీనగర్, జూలై 31 ప్రభాతవార్త*



బీబీనగర్ మండలం రహీంఖాన్‌గూడ గ్రామంలోని ఎస్సీ కాలనీలో తహశీల్దార్ వి.ఆంజనేయులు ఆధ్వర్యంలో సర్పంచ మంచాల రవికుమార్ అధ్యక్షు తన సోమవారం పౌర హక్కుల అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా పౌర హక్కులపై అవగాహన కల్పించారు. కార్య క్రమంలో ఆర్ఐ వెంకట్‌రెడ్డి, ఇరిగేషన్ ఎఇఇ శ్రీనివాస్, కార్యదర్శి బి.సునిత, హెడ్ కానిస్టేబుల్ వీరభద్రారెడ్డి, వెంకటేశం, వార్డు సభ్యులు మంచాల రాజేశ్వర్, తిక్క నాగమణి నరసింహ, కో-ఆప్షన్ సభ్యులు ఆల్వాల దుర్గయ్యగౌడ్, మాజీ విజిలెన్ జిల్లా సభ్యులు మంచాల నరహరి, గ్రామస్తులు పంజాల నవీన్‌గౌడ్, మారబోయిన జంగయ్య, బద్దం యాదిరెడ్డి, తిక్క నర్సింహ, స్వామి, పలిగొండ జంగయ్య, ఆశా వర్కర్లు కోనోజు వాసవి, మంచాల లమ్మమ్మ, హంసమ్మ తదితరులున్నారు.




# మహిళా సంక్షేమానికి ప్రభుత్వం కృషి

**చిట్యాల, జూలై 31 (ప్రభాతవార్త)**

అన్ని వర్గాల ప్రజల, మహిళా సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. సోమవారం పట్టణ oలోని ఒక ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 45 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేశారు. అదే విధంగా మండలంలోని 52 మంది లబ్దిదారులకు రూ. 19 లక్షల విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అంద జేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో కూడా అమలు చేయని పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఏకైక ముఖ్య మంత్రి కెసిఆర్ అన్నారు. విఆర్ఎలను వివిధ శాఖల్లో సర్దుబాటు చేసి క్రమబద్దీకరించాలని ముఖ్యమంత్రి కెసిఆర్ నిర్ణయం తీసుకోవడం పట్ల మండల విఆర్ఎలు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను సన్మానించారు. ఈ సంద ర్భంగా ఉరుమడ్ల గ్రామానికి చెందిన లబ్దిదారులకు ఇండ్ల పట్టాలను



ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, ఎంపిపి కొలను సునీత, జడ్పీటీసి సుంకరి ధనమ్మ, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మున్సిపల్ కౌన్సిలర్లు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# మణిపూర్ ఘటనలకు పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలి

**కొండమల్లేపల్లి, జూలై 31 (ప్రభాతవార్త)**

మణిపూర్‌లో గత మేనెలలో జరిగిన గిరిజన మహిళల ను నగ్నంగా ఊరేగించి అత్యాచారం చేసిన ఘటన గత కొద్దిరోజుల క్రితం దేశంలో వెలుగు చూసి వచ్చిన ఘటన, మణిపూర్ రాష్ట్రంలో క్రిస్టియన్లపై జరుగుతున్న దాడుల మీద సోమవారం కొండమల్లేపల్లి పట్టణంలో యునైటెడ్ క్రిస్టియన్ సర్వీస్ సొసైటీ కొండమల్లేపల్లి మండల పాస్టర్ల ఆధ్వర్యంలో సోమవారం దేవరకొండ రోడ్డులో గల శిలువ మినిస్ట్రీస్ నుంచి అంబేద్కర్ విగ్రహం వద్దకు జాతీయ జెండాలతో శాంతియుత నిరసన ర్యాలీ, నిరసన ప్రదర్శన, ప్రార్థన నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ సొసైటీ నాయకులు మాట్లాడుతూ మణిపూర్‌లో జరిగిన గిరిజన మహిళల నగ్న ఊరేగింపు అత్యాచారం ఘటన సభ్యసమాజం తలదించుకునే విధంగా ఉందని అన్నారు. ఇలాంటి ఘటనకు పాల్పడిన సుమారు 1000మందికి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు



త్వరితగతిన ఘటనకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగం కల్పించినటువంటి లౌకిక, మత స్వేచ్ఛను, మహిళలకు పూర్తిభంగం కలిగించి నటువంటి ఘటన మణిపూర్ ఘటన అన్నారు. దీనిపై చట్టపరమైనటువంటి చర్యలు తక్షణమే తీసుకోవాలన్నారు. మణిపూర్ రాష్ట్రంలో రోజుకో దాడి ఘటనలు బయటపడుతున్నాయి. మణిపూర్ రాష్ట్రంలో ఉన్నటువంటి క్రిస్టియన్ వారిపైన, వారి చర్చిలపైన కూడా అనేకమైన టువంటి దాడులు జరిగాయన్నారు. అదేవిధంగా అక్కడ పరిస్థితి చూస్తుంటే ఇకముందు కూడా క్రిస్టియన్ ప్రజలపై వారి మందిరాలపై అనేక రకమైనటువంటి దాడులు జరిగే విధంగా ఉన్నాయని అన్నారు. వీటన్నింటిపైన కేంద్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకుని దానికి బాధ్యులైన వారిని చట్ట పరంగా కఠినంగా త్వరితగతిన శిక్షించాలన్నారు. అదేవిధంగా మణిపూర్ లోని ప్రజలకు తక్షణమే రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో యునైటెడ్ క్రిస్టియన్ సొసైటీ నాయకులు పాస్టర్లు జకర్యా, అమృతం, ఏకుల సామెల్, వంశీ, శాలెం, రాజు, సునీల్, వేణు, ప్రసాద్, ఆదాం, సురేష్, కాంతమ్మ, అనిత, సువార్త, దయవతి, సునీల్, ఆరోగ్యం, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

# రానున్నది కాంగ్రెస్ రాజ్యమే : దైద రవీందర్

**చిట్యాల రూరల్, జూలై 31 (ప్రభాతవార్త)**



రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు తథ్యమని, రానున్నది కాంగ్రెస్ రాజ్యమేనని టిపిసిసి కార్యదర్శి దైద రవీందర్ అన్నారు. మండల పరిధిలోని చిన్నకాపర్తి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఆత్మీయ సమావేశాన్ని పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బోయపల్లి వెంకన్నగౌడ్ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను, వైఫల్యాలను ప్రజలకు వివరించి సంస్థాగతంగా పార్టీని గ్రామ స్థాయి నుండి బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కందాటి రమేష్‌రెడ్డి, మాజీ సర్పంచ్ బోయపల్లి స్వామిగౌడ్, వార్డు సభ్యులు మామిడి నగేష్, బాజ నర్సింహ, సీనియర్ నాయకులు శిరస్సు ఇద్దయ్య, నందిపాటి మహేష్, వరికుప్పల ఎల్లయ్య, ఉమర్, శ్రవణ్, మధు, సతీష్, నరేష్, జున్ను, శేఖర్, మహ్మద్ జహంగీర్, కొండ వెంకన్న, కొండ శేఖర్, కోనేటి కృష్ణ, మక్క గణేష్, గురిజ లింగస్వామి, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయితీ కార్మికుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి

**చిట్యాల, జూలై 31 (ప్రభాతవార్త)**

సమస్యలు పరిష్కరించాలని గత 26 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న గ్రామపంచాయితీ కార్మికులకు నాయిబ్రాహ్మణ సేవా సంఘం సోమవారం మద్దతు తెలిపింది. ఆ సంఘం మండల, పట్టణ అధ్యక్షులు అంశాల శ్రవణ్‌కుమార్, అమరోజు వెంకటేశం, నాయిబ్రాహ్మణ సేవా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చికిలంమెట్ల అశోక్‌లు మాట్లాడుతూ గ్రామపంచాయితీ కార్మికుల సమ్మె వల్ల గ్రామంలో చెత్త, చెదారం మురుగు నీరు కాలువలో ఎక్కడికక్కడ నిలిచిపోయి దుర్వాసనతో దోమలతో ఇబ్బందులకు గురవుతూ ప్రజలంతా సీజనల్ వ్యాధులకు గురవుతున్నారన్నారు. పంతాలు, పట్టింపులకు పోకుండా వెంటనే సమస్యలను పరిష్కరించి సమ్మెను విరమింపజేసి ప్రజలు సీజనల్ వ్యాధులకు గురి కాకుండా పారిశుధ్య నివారణ చర్యలకు నిధులు కేటాయించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయిబ్రాహ్మణ సేవా సంఘం జిల్లా కార్యదర్శి అంశాల అనిల్‌కుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి అమరోజు శ్రీరాములు, మండల ప్రధాన కార్యదర్శి కానుగుల ప్రవీణ్‌కుమార్, పాండు, తిరుమలదాసు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# 6న బిసి సింహ గర్జనను విజయవంతం చేయండి

**నకిరేకల్, జూలై 31 (ప్రభాతవార్త) :**



ఈనెల 6వ తేదిన ఉదయం 10గంటలకు నల్లగొండలోని చిన్న వెంకటొరెడ్డి ఫంక్షన్‌హాల్‌లో జరగబోయే బిసి సింహ గర్జనను విజయ వంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ పిలుపు నిచ్చారు. సోమవారం నకిరేకల్‌లోని పద్మశాలి భవన్‌లో సింహ గర్జనకు సంబంధించిన గోడ పోస్టర్‌లను ఆయన విడుదలచేసి మాటా డారు. ఈ కార్యక్రమంలో సంఘం నియోజకవర్గ ఇంచార్జి తిరుగుడు రవి, మునాస ప్రసన్న, లోకబోయిన వెంకటనారాయణ, కర్నాటి యాదగిరి, పెండెం సదానందం, దుస్స సత్యనారాయణ, రావిరాల ప్లుయ్య, పెండెం ఆంజనేయులు, చక్రపాణి,సతీష్, సత్యనారాయణ, రవీంద్రచారి, యాద గిరి, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

# మృతురాలి కుటుంబానికి సంతాపం తెలిపిన వార్డు కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్

**నకిరేకల్, జూలై 31 (ప్రభాతవార్త) :**



నకిరేకల్ పట్టణంలోని వార్డు కౌన్సిలర్ ఘర్షకోటి సైదులు అక్క దొమ్మాటి మంగమ్మ సోమవారం మృతి చెందడంతో ఆమె మృతదేహాన్ని 4వ వార్డు కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్ సందర్శించి సంతాపం తెలిపి నివాళులర్పించారు. కుటుంబీకులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పన్నాల రాఘవరెడ్డి, మహిళా నాయకురాలు ధనమ్మ తదితరులు ఉన్నారు.

# ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీధర్

**కేతేపల్లి, జూలై 31, (ప్రభాతవార్త):**



కేతేపల్లి మండల కేంద్రానికి చెందిన పసల ఆరోగ్యం అనారోగ్యంతో మృతి చెందగా సోమవారం జరిగిన దశ దినకర్మ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీధర్ పాల్గొని ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో కేతేపల్లి మండల ఎంపిపి పెరుమాళ్ళ శేఖర్, ముస్లిం మైనార్టీ సెల్ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మహమ్మద్ యూసుఫ్ జానీ, గ్రామశాఖ అధ్యక్షులు ముత్తయన్న, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు గుండా జలంధర్‌రెడ్డి, మాజీ వార్డు మెంబర్ గుణగంటి రాజుగౌడ్, నకిరేకల్ టౌన్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ముద్దం విజయ్, నకిరేకల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు జ్యోతిబస్, యూత్ కాంగ్రెస్ నాయకులు నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పక్షపాతి ముఖ్యమంత్రి కెసిఆర్

**కోదాడ రూరల్, జూలై 31 ప్రభాతవార్త**

మండల పరిధిలోని తమ్మర బైపాస్‌లో గల మెగా ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్‌ను కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆయిల్ ఫామ్ తోటల రైతులకు సబ్సిడీ రుణాలు అందిస్తూ రైతులకు ఆయిల్ ఫామ్ మొక్కలను ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా రైతులను ప్రోత్సహించడానికి ఎరువుల కింద ఎకరానికి రూ. 4200 చొప్పున మూడు సంవత్సరాలు రైతులకు ఫ్రీగా అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. మూడు సంవత్సరాల తరువాత రైతులకు పంట చేతికొచ్చి రైతులకు ఆదాయంతో రైతులు ఆనందంగా జీవించవచ్చని, లాభసాటిగా వ్యాపారాలు చేసుకోవచ్చని స్పష్టం చేశారు. రైతుల సంక్షేమం కోసం అహర్నిశలు సీఎం కెసిఆర్ శ్రమిస్తున్నారని, సీఎం కెసిఆర్ రైతు పక్షపాతి అన్నారు. రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటున్న కెసిఆర్ ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు, సర్పంచ్ వెంకటేశ్వర్లు,



కౌన్సిలర్లు సామినేని నరేష్, మైసా రమేష్, కందుల చంద్రశేఖర్, కోట మధు, మేదర లలిత, ఖదీర్‌పాషా, వంటిపులి శ్రీను, నెమ్మాది దేవమణి, హార్టికల్చర్ ఆఫీసర్ అనిత, పతంజలి డీజీఎం యాదగిరి, మేనేజర్ హరీష్, శేషకుమార్, వెంకటేష్, నరేష్, లక్ష్మణ్, బొజ్జగూడెం తండా వాసులు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 7 నుండి మిషన్ ఇంద్రధనస్సు



**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:** చిన్నారులు, గర్భిణీ మహిళలకు నూటికి నూరుశాతం వ్యాక్సినేషనల్ అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఆగస్టు 7వ తేది నుండి మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమాన్ని అమలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో మిషన్ ఇంద్రధనస్సు పై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ అప్పుడే పుట్టిన శిశువు మొదలుకొని ఐదేళ్ళ లోపు చిన్నారులు, గర్భిణీ మహిళలకు అవసరమైన వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వడం జరుగుతోందన్నారు. వివిధ కారణాల వల్ల ఎవరైనా టీకాలు తీసుకోకుండా తప్పిపోయినట్లయితే అలాంటి వారిని గుర్తించి వ్యాక్సినేషన్ లక్ష్యాన్ని సాధించేందుకు మూడు విడుతలుగా మొదటి విడతగా ఆగస్టు 7 నుండి 12వ తేది వరకు, రెండవ విడుతగా సెప్టెంబర్ 11 నుండి 16వ తేది వరకు, మూడవ విడతగా ఆక్టోబర్ 9 నుండి 14వ తేది వరకు మిషన్ ఇంద్రధనుష్ కొనసాగుతుందని తెలిపారు. ఆశావర్కర్లు, ఆరోగ్య, కార్యకర్తలు ఇంటింటి సర్వే నిర్వహిస్తూ టీకాలు వేయించుకొని చిన్నారులు, గర్భిణీలను గుర్తించి వ్యాక్సిన్‌లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో అధనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. కొండల్‌రావు, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి మహ్మద్ అబ్దుల్ జమీర్, జిల్లా మహిళా, శిశు దివ్యాంగుల, వయో వృద్దుల సంక్షేమ అధికారిణి కృష్ణవేణి, జిల్లా పౌర సంబంధాల అధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే రమావత్

**చింతపల్లి, 31జులై, ప్రభాతవార్త:** గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని దేవరకొండ శాసన సభ్యులు, నల్లగొండ జిల్లా బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. సోమవారం మన ఊరు మన ప్రభుత్వం-మన పథకాలు కార్యక్రమంలో భాగంగా చింతపల్లి మండలం హోమంతాలపల్లి ,జర్పులతండా గ్రామంలో రూ.25లక్షలతో చేపడుతున్న అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల బాధలు తెలిసిన నాయకుడు కెసిఆర్‌అని,నాటి బీటలుబారిన తెలంగాణను పసిడి తెలంగాణగా మార్చిన మహనీయుడుఅని అన్నారు.కరువు కాటకాలతో నష్టపోయిన రైతులకు భరోసా ఇచ్చిన రైతు బాంధవుడు కెసిఆర్‌అని,ప్రతి ఎకరానికి 10వేల రూపాయలు రైతుబంధు ఇస్తున్న ఏకైక రాష్ట్ర తెలంగాణ రాష్ట్రం అనారు.నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయడం లక్ష్యం అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ ప్రెసిడెంట్ గోపిడి కృష్ణారెడ్డి, బిఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి, రైతుబంధు అధ్యక్షులు ఉజ్జిని విద్యాసాగర్ రావు, చింతపల్లి మండల బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులుగున్రెడ్డి



శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ జర్పుల నిర్మల రాజునాయక్, ప్రధాన కార్యదర్శి వర్కాల గ్రామ సర్పంచ్ వింజమూరి రవి, మండల పార్టీ ఉపాధ్యక్షులు అండేకార్ అశోక్, ఎస్టీసెల్ అధ్యక్షులు రమావత్ కొండల్ నాయక్, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆదిరాల కృష్ణయ్య, తక్కలపల్లి ఎంపిటిసి పొగాకు శ్రీశైలం, స్థానిక ఉప సర్పంచ్ జర్పుల దాస్రు నాయక్, బిఆర్‌ఎస్ నాయకులు సమ్మిడి కిరణ్‌కుమార్‌రెడ్డి,బత్తిని మధు సూదన్‌రెడ్డి, ఉడుత అక్రం యాదవ్, చింతకుంట్ల విజయ్, నాదిరి రమేష్, కుంభం శ్రీశైలంగౌడ్, బాదేపల్లి పులిరాజు, బాదేపల్లి నిరంజన్, మైనార్టీ నాయకులు ఎండి ఖాలేద్, వస్కుల భారతయ్య, ఉప్పల యాదయ్య, గోవింద్ శాంతయ్య,సిమర్ల శ్రీను, యాదవల్ల శంకర్, పెంటమల్ల జంగయ్య, ఎంపిడివో రాజు, పంచాయతిరాజ్ ,ఏఈ జీవన్‌సింగ్,తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు వర్పసాదం : ఎమ్మెల్యే



**చౌటుప్పల్, జూలై 31 ప్రభాతవార్త :** పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి వరప్రసాదమని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. వైద్య ఖర్చుల నిమిత్తం మండలానికి చెందిన 63 మందికి సుమారు రూ.30 లక్షల విలువ చేసే చెక్కులను ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సిఫార్సులతో మంజూరు అయిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను సోమవారం చౌటుప్పల్‌లో బాదిత కుటుంబ సభ్యులకు అందజేశారు. పేద ప్రజలు సిఎంఆర్‌ఎఫ్ చెక్కునుల సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్థానిక 13వ వార్డులో రెడ్డి హోటల్ వెనుకాల ఉన్న కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆ కాలనీ వాసులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. కుట్లగూడెం పరిధిలోని పద్మావతినగర్ కాలనీలో నెలకొన్న విద్యుత్, డ్రైనేజి కాలువల సమస్యలను పరిష్కరించాలని ఎంపిటిసి తడక పారిజాత మోహన్ ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. అనంతరం చౌటుప్పల్‌లో వంద పడకల ఆస్పత్రి భవన స్థలాన్ని ఆయన సందర్శించి అధికారులతో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మండల, మున్సిపల్ బిఆర్‌ఎస్ అధ్యక్షులు నిరంజన్, ముత్యాల ప్రభకార్‌రెడ్డి, ఎండి.బాబా షరీఫ్, లింగస్వామి, స్వామి, తాడూరి పరమేష్, ఢిల్లీ మాధవరెడ్డి, కొత్త పర్వతాలు, ఎల్లగిరి సర ్పంచు రిక్కల ఇందిరా సత్తిరెడ్డి, ముప్పిడి శ్రీనివాస్‌గౌడ్, ఊడుగు మల్లేశంగౌడ్, కౌన్సిలర్లు, వివిధ గ్రామాల సర్పంచుల, ఎంపిటిసిలు, బిఆర్‌ఎస్ నాయకులు కేసిడి సత్యనారాయణరెడ్డి, మాదగోని వెంటకేశం, దయాకర్‌రెడ్డి తదితరులున్నారు.

# బాలలకు స్వేచ్ఛ, వికాసం కల్పించాలి

## ఆపరేషన్ ముస్కాన్ 9 కార్యక్రమం ద్వారా 85 మంది బాలలకు విముక్తి .. జిల్లా ఎస్పి కె.అపూర్వరావు

**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:** నిరాధరణకు గురైన, తప్పిపోయిన, వెట్టి చాకిరికి గురవుతున్న బాలబాలికలను గుర్తించి వారిని సంరక్షించడం



కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి సంవత్సరం ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముష్కాన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని జిల్లా ఎస్పి కె.అపూర్వరావు అన్నారు. జులై 1 నుండి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా నెల రోజులుగా నిర్వహించిన ఆపరేషన్ ముష్కాన్ 9 కార్యక్రమం ద్వారా 85 మంది బాలలను గుర్తించి 80 క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరిగింద న్నారు. ఎవరైనా బాలల యొక్క స్వేచ్ఛకు, వికాసానికి భంగం కలిగించిన, వెట్టిచాకిరి చేయించినా అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పి హెచ్చరించారు. పరిశ్రమలు, బ్రిక్స్ తయారీ, హోటల్స్, లాడ్జ్, మినల్ వాటర్ సప్లై, దుకాణాలు, దాబాలు ఇలా ఎక్కడైనా పిల్లలు వెట్టి చాకిరికి గురైతే సంబంధిత యాజమాన్యాలపై కేసులు నమోదు తప్పవు అని హెచ్చరించారు. నెల రోజులుగా జిల్లలో సబ్ డివిజన్ వారీగా మూడు పోలీస్ టీమ్స్ పని చేయడం జరిగింది. లేబర్, చైల్డ్‌కేర్, రెవిన్యూ, హెల్త్, ఐసిడిఎస్ శిశుసంక్షేమం అధికారులతో సమన్వయంగా కలిసి పనిచేశారన్నారు. నిరాదరణకు గురైన, తప్పిపోయిన పిల్లలు ఉన్న, వెట్టి చాకిరికీ గురవుతున్న పిల్లలు ఉన్న పోలీసులకు, చైల్డ్ కేర్ వారికి సమాచారం ఇవ్వాలని ఎస్పి కోరినారు. ఇలాంటి పిల్లలను గుర్తించి పోలీస్ బరోసా సెంటర్, షీ టీమ్స్, డివిజన్ అధికారుల ద్వారా పిల్లలకు తల్లిదండ్రులకు, ఇండస్ట్రీయల్ యజమానులకు కౌన్సిలింగ్ ఇస్తున్నామన్నారు.

# విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి సమస్యలు తీర్చాలి

## మున్సిపల్ సాధారణ సమావేశంలో కౌన్సిలర్ల డిమాండ్



**ప్రభాతవార్త, సూర్యాపేట :** సూర్యాపేట పట్టణంలోని పలు వార్డుల్లో కొత్తగా విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి విద్యుత్ సమస్యలను తీర్చాలని సోమవారం జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశంలో పలువురు కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. జీవో అవర్‌లో వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, ఎలిమినేటి అభినయ్, మాలోతు కమల, జహీర్, జ్యోతి, శ్రీవిద్య, గండూరి పావని, రాజశ్రీ, భరత్ మహాజన్, దారావత్ రవి, బచ్చలకూరి శ్రీను, మామిడి గౌరయ్యలు తమ వార్డుల్లోని విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని ట్రాన్స్‌కో డీఈకి విన్నవించారు. పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో పలు సర్టిఫికెట్ల జారీలో జాప్యం జరుగుతుండడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. 44వ వార్డు కౌన్సిలర్ కక్కిరేణి శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టణంలో జరిగే వివిధ అభివృద్ది పనుల్లో పాలక మండలి సభ్యుల పేర్లు పెట్టేలా చూడాలన్నారు. 14వ వార్డు కౌన్సిలర్ సుమిలారెడ్డి మాట్లాడుతూ పారిశుద్య నిర్వహణ సక్రమంగా జరిగేలా చూడాలన్నారు. 34వ వార్డు కౌన్సిలర్ విక్రమ్ మాట్లాడుతూ 65వ నెంబర్ జాతీయ రహదారి పక్కన సైడ్ డ్రైన్స్ మరమ్మత్తులు జరిపించాలని, కొత్తగా మూతలు ఏర్పాటు చేయించాలని, నాళాపై అదనంగా మూడు బ్రిడ్జిలు నిర్మించాలని కోరారు. పుట్ట కిషోర్, కౌన్సిలర్ షఫీఉల్లా మాట్లాడుతూ ఆసరా పెన్షన్లను సరస్వతి స్కూల్, 22వ వార్డు కమ్యూనిటీ హాల్‌లో పంపిణీ చేసేలా చూడాలన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి సహకారంతో పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ది చెందుతుందని, అభివృద్దిలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలన్నారు. సమావేశం అజెండాలో పొందుపర్చిన అంశాలను కౌన్సిల్ ఆమోదించింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రామాంజులరెడ్డి, ఈఈ దుర్గాప్రసాద్, డీఈ సత్యారావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నిత్యవసర వస్తువుల ధరలు తక్కువ లాభాలతో విక్రయించాలి : అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్



ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ : నిత్యవసర వస్తువుల ధరలు ఎంఆర్‌పి రేట్ల కంటే ఎక్కువ ధరలకు విక్రయించకుండా తక్కువ లాభాలు తీసుకుని విక్రయించాలని నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ సూచించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో ధరల పర్యవేక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్యుడికి భారంగా మారుతున్న నిత్యవసర సరుకుల విషయంలో అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. షాపులలో నిత్యవసర సరుకుల స్టాక్, రేట్ల పట్టికను ప్రదర్శించాలని ఆదేశించారు. కూరగాయలలో ప్రధానంగా టమాటా, పచ్చిమిర్చి, ఉల్లిగడ్డల కొనుగోలులో దళారీ వ్యవస్థని పూర్తిగా అడ్డుకోవాలని, విధిగా కూరగాయల వ్యాపారులు రేట్లను ప్రదర్శించి కూరగాయలు విక్రయించాలన్నారు. మార్కెట్‌లో కూరగాయల కొరతను సృష్టించి, అధిక రేట్లకు విక్రయిస్తున్నందున అధికారులు, వర్తకులు సమన్వయంతో ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. కొందరు వ్యాపారులు పప్పుదినుసులు, నూనెల కొరత సృష్టించడంతో పాటు, స్టాక్‌ను మార్కెట్ రేటుకు కాకుండా ఎక్కువగా విక్రయించడం సమంజసం కాదన్నారు. నిత్యవసర వస్తువుల కొనుగోలు సామాన్యులు అన్ని రకాల వస్తువులు కొనుగోలు చేసేలా ధరలను నియంత్రించడానికి జిల్లాలో ధరల పర్యవేక్షణ కమిటీ తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, డియం నాగేశ్వరరావు, వ్యవసాయ శాఖ జెడి సుచరిత, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సంగీతలక్ష్మి, మార్కెటింగ్ ఏడి శ్రీకాంత్, డిసిఐసి కన్వీనర్ గురవయ్య, డిసిసి అధ్యక్షులు హిమగిరి, వర్తక సంఘం ప్రతినిధులు రవికుమార్, సత్యనారాయణ, ప్రసాద్, రేషన్ షాప్ డీలర్లు సత్యనారాయణ, జనార్ధన్ తదితరులు ఉన్నారు.

## జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పి కె. అపూర్వరావు



ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ : నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం జిల్లా కలెక్టర్‌గా ఆర్.వి.కర్ణన్ నూతన బాధ్యతలు చేపట్టిన సందర్భంగా జిల్లా ఎస్పి కె. అపూర్వరావు మర్యాదపూర్వకంగా కలెక్టర్ కార్యాలయంలో కలిసి బొకె అందజేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# ఎన్నికల్లో బిజెపి ఓటమే లక్ష్యం




### రాష్ట్రంలో బిఆర్‌ఎస్‌తో కలిసి పనిచేస్తాం
### సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు

ప్రభాతవార్త,సూర్యాపేట : మణిపూర్ మారణ హోమంపై పార్లమెంట్‌లో ప్రధాని మోదీ నోరు మెదపకపోవడం దురదృష్టకరమని, రానున్న ఎన్నికల్లో బిజెపి ఓటమే లక్ష్యంగా సిపిఎం పనిచేస్తుందని బిఆర్‌ఎస్ పార్టీతో కలిసి ఎన్నికల్లో ముందుకెళ్తామని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మణిపూర్‌లో హత్యలు, అత్యాచా రాలు జరుగు తున్నా పట్టించుకోకపోవడం కేంద్రం లో బిజెపి పాలనా వైఫల్యానికి నిదర్శన మన్నారు. మణిపూర్ రాష్ట్రంలో వందల కొద్ది ఘటనలు చోటుచేసుకున్నాయని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించడం సిగ్గు చేటన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఎన్నికల ప్రచారాలు, విదేశాలు తిరగడం తప్ప మణిపూర్ రాష్ట్రంలో పర్యటించి శాంతిని నెలకొల్పలేకపోయారన్నారు. ప్రధాని ముందుగానే స్పందిస్తే ఈ సంఘటనలు జరిగేవి కావన్నారు. పార్లమెంట్‌లో ప్రతిపక్షాలు నెత్తి, నోరు మొత్తుకున్నా స్పందించకపోవడం శోచనీయ మన్నారు. మణిపూర్ రాష్ట్రంలో భయాందోళన కరమైన వాతావరణం ఉన్నందున శాంతిని నెలకొల్పేందుకు కృషి చేయాలన్నారు. మతోన్మాద విధ్వంసకర విధానాలకు మణిపూర్ మారణ హోమం ఉదాహ రణ గా చెప్పవచ్చు న్నారు. ఆ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉండడానికి వీల్లేదని వెంటనే ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేసి శాంతిని నెలకొల్పేందుకు సుప్రీం కోర్టు ఆధ్వర్యంలో కమిటీని వేసి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. మతోన్మాద విధానాలను అనుసరిస్తున్న బిజెపిని ఓడించడమే సిపిఎం లక్ష్యమన్నారు. బిజెపికి వ్యతిరేకంగా బిఆర్‌ఎస్ నిలబడినందున అందుకే వామపక్షాలు మద్దతు ఇస్తున్నా యన్నారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్య దర్శివర్గ సభ్యులు మల్లు లక్ష్మి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, మట్టిపల్లి సైదులు,కోట గోపి,నర్సయ్య పాల్గొన్నారు.

## ప్రతి తల్లి తన బిడ్డకు తల్లిపాలు అందించాలి
### -కలెక్టర్ పమేలా సత్పతి



భువనగిరి ప్రభాతవార్త : ప్రతి తల్లి తమ బిడ్డకు తల్లిపాలు అందించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కోరారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖలతో ఆగస్టు 1 నుండి 7వ తేదీ వరకు నిర్వహించే ప్రపంచ తల్లిపాల వారోత్సవ కార్యక్రమాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తల్లి పాల వారోత్సవాల కార్యక్రమాలలో బిడ్డకు తల్లిపాలు ఎంత ముఖ్యమో వివరించాలని, తల్లిపాల సంస్కృతిని పరిరక్షించాలని,ఇ ప్రతి తల్లి తమ బిడ్డకు తల్లిపాలు అందించేలా ప్రచార కార్యక్రమాలను చక్కగా అమలు చేయాలని తెలిపారు. బిడ్డ పుట్టిన మొదటి గంటలోపే తల్లిపాలు అందించడం, మొదటి ఆరు నెలల వయసు వరకు తల్లిపాలు మాత్రమే ఇప్పించేలా చూడడం, ఆరు నెలల తర్వాత అనువైన కుటుంబ ఆహారం తల్లిపాలతో అదనంగా అందించడం తదితర విషయాలపై, పోషణ విధానంపై, పోషకాహార లోపంపై వివరించాలని, తల్లిపాలు కొనసాగించకపోతే కలిగే నష్టాలపై జాగ్రత్తలు చెప్పాలని తెలిపారు. జిల్లాలో 5016 మంది గర్భిణీ స్త్రీలు నమోదై ఉన్నారని, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, తల్లులకు తల్లి పాల ప్రాముఖ్యతపై ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలు, ఏరియా ఆసుపత్రులలో పోస్టర్లు, ఛార్టర్స్ ద్వారా ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని, ఇది ఒక సామాజిక బాధ్యతగా తీసుకోవాలని, ప్రతి గ్రామంలో అంగన్వాడీ, ఆశా, గ్రామపంచాయతీ సిబ్బందితో ర్యాలీలు చేపట్టి ప్రజలందరికీ తెలిసేలా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని, జిల్లా, మండల సమాఖ్యల మహిళా సభ్యులతో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, శుక్రవారం సభల ద్వారా వైద్య, అంగన్వాడీ, ఆశా సిబ్బందితో తల్లిపాలు శిశువులకు ఎంతో అవసరమో చెప్పాలని, అంగన్వాడీ, ఆశా సిబ్బంది గర్భిణీ స్త్రీలు, బాలింతల ఇళ్లకు వెళ్లి తల్లిపాల ప్రయోజనాలపై వివరించాలని, కౌన్సిలింగ్ అందించాలని తెలిపారు. అనంతరం తల్లిపాల ప్రాముఖ్యతను తెలిపే బ్రోచర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఇన్చార్జి అన్నపూర్ణ, జిల్లా డిప్యూటీ వైద్యాధికారి డాక్టర్ యశోద, సిడిపిఒలు, సూపర్వైజర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పిఎసిఎస్ చైర్మన్ క్యాంపులో ఆరుగురు డైరెక్టర్లు


మర్రిగూడ, జూలై 31 ప్రభాతవార్త : మర్రిగూడ పిఎసిఎస్ చైర్మన్ క్యాంపులో చైర్మన్‌తో సహా ఆరుగురు డైరెక్టర్లు ఆదివారం రాత్రి క్యాంపులో ఉన్నట్లు సమాచారం. గత నెల 12న మర్రిగూడ పిఎసిఎస్ చైర్మన్‌పై అవిశ్వాసం కోసం ఏడుగురు సభ్యులతో జిల్లా సంబంధిత అధికారికి తీర్మానం అందజేశారు. ఈ నెల 3న అవిశ్వాసంపై ఓటింగ్ కోసం జిల్లా అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో చైర్మన్ పందుల యాదయ్యగౌడ్ మరో ఐదుగురు డైరెక్టర్లతో సహా క్యాంపుకు తరలించినట్లు విశ్వసనీయ సమాచారం. క్యాంపులో యరుగండ్లపల్లి గ్రామానికి చెందిన గుంటోజు రామాచారి, మామిడి యాదయ్యగౌడ్, తమ్ముడపల్లికి చెందిన డైరెక్టర్ మేకల గోవర్ధన్‌రెడ్డి,



వట్టిపల్లికు చెందిన డైరెక్టర్ మొగుదాల ముత్యాలుగౌడ్, భట్లపల్లికి చెందిన డైరెక్టర్ మందారి అచ్చయ్యలు క్యాంపులో ఉన్నట్లు సమాచారం. అయితే గత నెల 12న జిల్లా సంబంధిత అధికారికి అవిశ్వాసంపై అందజేసినటువంటి వారిలో ఏకాభి ప్రాయం లోపించడంతో నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న తరుణంలో చైర్మన్ క్యాంపుకు తరలించినట్లు తెలుస్తుంది. అయితే అసమ్మతి వర్గంకు చెందిన డైరెక్టర్లు యరుగండ్లపల్లి గ్రామానికి చెందిన డైరెక్టర్ చామకూర తేజశ్రీ, మర్రిగూడ మహేశ్వరం మారమ్మ, పగడాల లింగయ్య, వట్టిపల్లి మల్లిరెడ్డి అనంతరెడ్డి, కొండూరు బాయికాడి కొండల్‌గౌడ్, అజిలాపురం ఉప్పునూతల మల్లయ్య, రాజపేట తండా ఆంబోతు బోడె నాయక్‌లు అసమ్మతి వర్గంలో ఉన్నారు. మర్రిగూడ పిఎసిఎస్‌లోని 13 మంది డైరెక్టర్లు ఈ నెల 3న అవిశ్వాస తీర్మానంలో పాల్గొనున్నారు. పరిణామాలు ఎలా ఉంటాయోనని మండల ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## సాగర్‌లో గుట్టలను అక్రమ తవ్వకాలు చేస్తున్న అక్రమార్కులు

### ఫారెస్ట్ అధికారుల అండతోనే ఈ తవ్వకాలు నడుస్తున్నాయని ఆరోపణ



నాగార్జునసాగర్, జులై 31 ప్రభాతవార్త: అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ నాగార్జునసాగర్ డివిజన్ పరిధిలో పైలాన్ కాలనీ వైకుంఠధామం దిగువ ప్రాంతాలకు తరలిస్తున్నారు. స్వంత అవసరాలకో, ప్రభుత్వ అవసరాలకో కాదు. వ్యాపారం చేసేందుకు మట్టిని పట్టపగలు తరలిస్తున్నారు. లోతైన గుంతలు పెట్టి మట్టిని వందల ట్రాక్టర్లు తరలిస్తున్నారు. అక్రమంగా మట్టిని తరలిస్తున్న అటవీశాఖ అధికారులు చూడనట్లుగా నటిస్తున్నారు. ఈప్రాంతం ఎక్కడో కాదు బహుళార్థసాధక ప్రాజెక్టైన నాగార్జునసాగర్ ఎర్త్ డ్యామ్ దిగువననే ఈ అక్రమాలు జరుగుతున్నాయి. అత్యవసర సమయంలో ఎర్త్ డ్యామ్‌కు మట్టి అవసరమైతే దగ్గరి ప్రాంతంలో ఎక్కడ దొరికే పరిస్థితి లేకుండా పోతుంది. ఇప్పటికే రోడ్డు వెంట కూడా 5 నుండి 10 మీటర్ల లోతు గుంతలు పెట్టి మట్టిని ఎత్తారు. రోడ్డువెంట కంపచెట్లను చాటు చేసుకొని మట్టిని తవ్వారు. ఈ ప్రాంతంలో వాహనాలు రోడ్డు దిగితే పల్టీకొట్టే విధంగా గుంతలు ఏర్పడ్డాయి. మట్టిని తరలించే వారిని ప్రశ్నించగా ఫారెస్ట్ అధికారులు అనుమతితోనే ఎప్పటి నుండో మట్టి తోలుకుంటున్నామనే సమాధానం రావడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. కేవలం అటవీశాఖ అధికారుల కనుసన్నలతో మెలుగుతూ వారే మట్టిని విక్రయిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అటవీశాఖ అధికారులను వివరణ కోరగా ఇది ఎన్ఎస్‌పి పరిధిలో ఉన్నట్లుగా ఉందని దీనిపై అధికారులతో విచారిస్తామని తెలిపారు.

# పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

-మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి

మిర్యాలగూడ రూరల్, జూలై 31 ప్రభాతవార్త గ్రామపంచాయతీ కార్మికులు సమ్మెలో ఉన్నందున అయా గ్రామాల్లో పారిశుద్ధ్య పనుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశమందిరంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బందితో పారిశుద్ధ్యం, హరితహారం, ఉద్యానవనం తదితర అంశాలపై సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయతీ కార్మికుల సమ్మె కారణంగా గ్రామాల్లో పారిశుద్ధ్య సమస్య తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రస్తుత సీజన్లో అంటువ్యాధులు ప్రబలే ప్రమాదమున్నందున వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణతో పాటు ప్రతి శుక్రవారం డ్రైడేను పాటించాలన్నారు. అదే విధంగా



వివిధ కేటగిరిలో సామాజిక పెన్షన్ పొందే లబ్దిదారులు మరణిస్తే వారి పెన్షన్ వెంటనే రద్దు చేయాలన్నారు. అర్హత గల పెన్షన్‌దారుల నుండి సరైన పత్రాలతో దరఖాస్తులు స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ వీరారెడ్డి, ఎపిఓ కళావతి, కార్యాలయ పర్యవేక్షకులు పి.కరుణాకర్‌రావు, సాంకేతిక సహాయకులు సౌజన్య, పురుషోత్తం, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

మిర్యాలగూడ క్రైం, జూలై 31 ప్రభాతవార్త

మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా 41 మంది లబ్దిదారులకు మంజూరైన రూ.17లక్షల64వేల 500ల సిఎం సహాయనిధి చెక్కులను సోమవారం మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు, రైతుబంధుసమితి జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డిలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్‌వైస్‌చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, ఎంఎంసి చైర్మన్ బైరం బుచ్చయ్య(సంపత్), వైస్‌చైర్మన్ కుందూరు వీరకోటిరెడ్డి,



మండల సర్పంచులఫోరం అధ్యక్షులు బోగవెల్లి వెంకటరమణచౌదరి(బాబి), ఏడుకొండలు, వెంకటేశ్వర్లు, అంజనేయులు, సర్పంచ్ భూణావత్ లలితానర్సునాయక్, కౌన్సిలర్లు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిపి కార్మికుల సమ్మెకు సిపిఐ, ప్రజా సంఘాల మద్దతు

పెన్‌పహాడ్, జూలై 31 ప్రభాతవార్త

సమస్యల పరిష్కారం కోసం గ్రామపంచాయితీ కార్మికులు గత 26 రోజులుగా మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయం ముందు చేపట్టిన నిరవధిక సమ్మెకు సోమవారం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయనాయుడు, తెలంగాణ మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మీ అఖిల, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, ఎఐటియుసి నాయకులు ఎస్‌కె మదార్‌లు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయితీ కార్మికుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత 26 రోజులుగా కార్మికులు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమన్నారు. కార్మికులందరినీ రెగ్యులర్ చేయడంతో పాటు జీవో 60 ప్రకారం వేతనాలు అమలు చేయాలని, మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయడంతో పాటు కారోబార్, బిల్ కలెక్టర్‌లను సహాయ కార్యదర్శులుగా గుర్తించాలన్నారు. కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద భీమా సౌకర్యంతో పాటు హెల్త్ కార్డులు మంజూరు చేయాలన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని లేని పక్షంలో సమ్మెను మరింత ఉదృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు రాంబాబు, సిఐటియు నాయకులు శ్రీనివాస్ ఉన్నారు.

# రూ.10 లక్షల చెక్కును సర్పంచ్‌కు అందించిన పరిశ్రమ అధికారులు

మఠంపల్లి జూలై 31 ప్రభాతవార్త

మఠంపల్లి గ్రామ పంచాయితీ అభివృద్ధి కోసం మై హోం సిమెంట్స్ పరిశ్రమ వారు సోమవారం గ్రామ సర్పంచ్‌మన్నెం శ్రీనివాసరెడ్డికి పరిశ్రమ అధికారులు రూ.10లక్షల చెక్ ను అందజేశారు. మై హోం సిమెంట్ పరిశ్రమ యూనిట్ హెడ్ ఎన్.శ్రీనివాసరావు చెక్కును సర్పంచ్‌కు అందజేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పన కోసం పరిశ్రమ యాజమాన్యం రూ.10లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేసినట్లు ఆయనతెలిపారు. పరిశ్రమ పరిధిలోని గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. గతంలో కూడా గ్రామానికి అనేకమార్లు ఆర్థిక సహాయంతోపాటు మౌలిక సదుపాయాల కల్పన కోసం పరిశ్రమ వారు సహకరించడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ అధికారులు జగన్నాధరావు, నాగేశ్వరరావు, కె.శ్రీనివాసరావు, పంచాయితీ కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి, పలువురు వార్డు మెంబర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## స్కూల్ బ్యాగుల పంపిణీ అభినందనీయం

నూతనకల్ 31 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు 500 మంది విద్యార్థులకు రూ.2.5 లక్షల వ్యయంతో బ్యాగులను పంపిణీ చేయడం అభినందనీయమని ఎంపిపి భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు తామర శీను అధ్యక్షతన నిర్వహించిన బ్యాగుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ మూడు దశాబ్దాల క్రితం ఇదే పాఠశాలలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు రోటరీ క్లబ్ జూబ్లీహిల్స్ హైదరాబాదు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయులు దామెర శ్రీనివాస్ మాట్లాడుతూ పేదరికం విద్యకు ఆటంకం కాకూడదని అన్నారు. కార్పొరేట్ పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను బోధిస్తున్నారని ప్రభుత్వ సహకారంతో ఉచిత పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్, విశాలమైన గ్రౌండ్ చక్కటి వాతావరణం కలిగి ఎటువంటి ఒత్తిడి లేని విద్య ప్రభుత్వ పాఠశాలల్లోనే



అందుతుందని విద్యార్థులకు సూచించారు. మనిషిని కిందిస్థాయి నుండి ఉన్నతస్థాయికి చేర్చేది విద్య ఒకటేనని అన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలను లక్ష్య సాధన కోసం నిరంతరం కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కందాల దామోదర్‌రెడ్డి, సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్‌రెడ్డి, ఎంపిటిసి రమా మల్లారెడ్డి, ఎంఈఓ రాములునాయక్, ఎస్ఎంసి చైర్మన్ కలమ్మ, పూర్వ విద్యార్థులు ముక్తాదర్, పవన్‌రెడ్డి, లింగారెడ్డి, డాక్టర్ శేఖర్‌రెడ్డి, లీలా, అరుణ, రోటరీ క్లబ్ అధ్యక్షులు జ్యోతిరెడ్డి, రాజగోపాల్, సురేష్ గుప్తా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేటి నుంచి తల్లిపాల వారోత్సవాలు

శాలిగౌరారం 31 ప్రభాతవార్త

తల్లిపాల వారోత్సవాలు నేటి నుంచి 7 వరకు నిర్వహించనున్నట్లు ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు జ్యోతి, భవాని అన్నారు. సోమవారం మండలంలోని ఆకారం, ఎన్.జి.కొత్తపల్లి గ్రామంలో తల్లిపాల వారోత్సవాల్లో కార్యక్రమంలో భాగంగా తల్లులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.



ఈ కార్యక్రమంలో అంగనివాడీ టీచర్లు, ఆశాలు, స్వయం సహకార సంఘం గ్రూపు సభ్యులు, విబికెలు తదితరులు పాల్గొన్నారు.




## పేద విద్యార్థికి ఆర్థిక సహాయం అందజేయడం అభినందనీయం

మిర్యాలగూడ క్రైం, జూలై 31 ప్రభాతవార్త



బాసర ట్రిబుల్ ఐటిలో సీటు సాధించిన మిర్యాలగూడ పట్టణంలోని బంగారుగడ్డకు చెందిన విద్యార్థి శివకు ఎన్‌బిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ. 11,500ల నగదును మిర్యాలగూడ మున్సిపల్ వైస్‌చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు(విష్ణు), కౌన్సిలర్ కుర్రా చైతన్యల చేతులమీదుగా సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా కోటేశ్వర్‌రావు మాట్లాడుతూ పేద విద్యార్థి ఉన్నత విద్యకు ఆర్థిక సహాయం ఎన్‌బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ సిద్దార్థ అందజేయడం అభినందనీయమన్నారు. అనంతరం విద్యార్థి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఐదు చోట్ల స్వాగత తోరణాలు

మిర్యాలగూడ రూరల్, జూలై 31 ప్రభాతవార్త

మిర్యాలగూడ పట్టణంలో సుందరీకరణలో భాగంగా వైజంక్షన్, తడకమళ్లరోడ్డు, నందిపహాడ్‌బైపాస్, ఈదులగూడె బైపాస్, సాగర్‌రోడ్డుపై ఐదు చోట్ల స్వాగత తోరణాలు ఏర్పాటు చేస్తున్నట్లు మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు తెలిపారు. సోమవారం ప్రజారోగ్యశాఖ ఎస్ఈ వెంకటేశ్వర్లుతో కలిసి స్వాగత తోరణాల నిర్మాణం, ఫ్లైవర్ బ్రిడ్జి కింద బ్యూటిఫికేషన్ పనుల ప్రతిపాదనలను కన్సల్టెన్సీ ప్రతినిధులు కాంట్రాక్టర్స్‌లతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎండి అసీమ్, లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## హంతకులను కఠినంగా శిక్షించాలి

మిర్యాలగూడ క్రైం, జూలై 31 ప్రభాతవార్త



విజయవాడకు చెందిన న్యాయవాది విఠల్‌బాబుని హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని ఇండియా లాయర్స్ యూనియన్(ఐలు) జిల్లా సహాయ కార్యదర్శి ఎండి ఇబ్రహీం డిమాండ్ చేశారు. విజయవాడలో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్న విఠల్ ప్రకారం జిల్లా అద్దంకి కోర్టులో వాయిదా చూసుకొని ఇంటికి వెళ్తున్న విఠల్‌ను హత్య చేయడం శోచనీయమన్నారు. కేంద్ర రాష్ట్ర విధానాల వల్ల న్యాయవాదులకు రక్షణ కరువైందన్నారు. తక్షణమే న్యాయవాదుల రక్షణ చట్టం తీసుకరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పరమేష్, వెంకటరెడ్డి, కళ్యాణ్, కరుణాకర్, రాజేష్, వెంకన్న, యల్లయ్య, భవాని తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవ సంఘాల అధ్వర్యంలో భారీ ర్యాలీ

మిర్యాలగూడ రూరల్, జూలై 31 ప్రభాతవార్త

మణిపూర్ హింసాకాండను నిరసిస్తూ సోమవారం మిర్యాలగూడ నియోజకవర్గ క్రైస్తవ ఐక్య వేదిక అధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. మణిపూర్‌లో హింసను అరికట్టాలని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పట్టణంలోని హౌజింగ్‌బోర్డు నుండి ప్రారంభించిన భారీ ర్యాలీ రాజీవ్‌చౌక్ వద్ద మానవహారం ఏర్పడి బిజెపికి వ్యతిరేక నినాదాలు చేసి, మణిపూర్ సిఎం రాజీనామా చేయాలని వివిధ క్రైస్తవ సంఘాల పాస్టర్లు డిమాండ్ చేశారు.

## గాలికుంట వ్యాధి నివారణకు టీకాలు

పెన్‌పహాడ్, జూలై 31 ప్రభాతవార్త

పశువులు, గేదెలకు గాలికుంటు వ్యాధి నివారణకు మండల కేంద్రంలోని పశు వైద్యశాలలో గేదెలకు, పశువులకు పశు వైద్యాధికారిణి శ్రీజ టీకాలను వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాల సమయంలో గేదెలకు, పశువులకు వ్యాప్తి చెందే గాలికుంటు వ్యాధి నివారణకు రైతులు, పశుపెంపకందారులు ఎప్పటికప్పుడు పశువులకు టీకాలు వేయించుకోవాలన్నారు. పశువులకు టీకాలు వేయించినప్పుడు మాత్రమే ఈ వ్యాధి నివారణకు దోహదం చేసినవారవుతారని తెలిపారు. 50 గేదెలు, పశువులకు టీకాలు అందించారు. నేటి నుండి గ్రామాల్లో తమ సిబ్బంది పశువులకు టీకాలు అందిస్తారని వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. డాక్టర్ స్వరూప్, గోపాలమిత్రలు సైదులు, రవి, సిబ్బంది పాల్గొన్నారు.

# బెంబేలెత్తిస్తున్న గ్రామసింహాలు

**మోతె, జూలై 31, ప్రభాతవార్త:**

మండలంలోని పలు గ్రామాల్లో రోజురోజుకు గ్రామసింహాలు బెంబేలెతిస్తున్నాయి. రాత్రి, పగలు తేడా లేకుండా వీధిలో గుంపులు గుంపులుగా స్వైర విహారం చేయడంతో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. తెల్లవారుజామున వాకింగ్ వెళ్లేవారు, వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు చేతిలో కర్ర లేనిదే బయటికి రావడం లేదు. మండలంలోని ప్రతి గ్రామంలో వందల సంఖ్యలో వీధి కుక్కలు తిరుగుతున్నాయి. వాటి దాడిలో గాయపడిన వారికి గత 6 నెలల్లో మోతె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స చేసి 320 పైగా డోసులు అందించారు.

### మూగ జీవాలపైన దాడి:

మండల వ్యాప్తంగా ఆవులు, గేదెలు, మేకలు, గొర్రెలు, మృత్యువాత పట్టిన సంఘటనలు చాలానే ఉన్నాయి. పాడిపై ఆధారపడుతున్న రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు. వాహన చోదకులను వదలని గ్రామసింహాలు: రోడ్డుపై నడిచి వెళ్లే వారిపైన కాకుండా వాహనాలపై వెళ్లేవారిని సైతం వదలడం లేదు. వాహనదారుల వెంట పరిగెత్తి మరి దాడులు చేస్తున్నాయి. వాహనదారులు కిందపడి గాయపడుతున్నారు. రాత్రిపూట బయటికెళ్లేవారు వాటి నుంచి తప్పించుకోవడానికి నానాతంటాలు పడుతున్నారు. ఇక రాత్రి



విధులు నిర్వహించే వారి బాధ వర్ణణీతం. చిన్నారులపై దాడులు చేస్తున్నాయి. ఇటీవలే మండల పరిధిలోని మామిళ్లగూడెం గ్రామంలోని బస్డాండ్ వద్ద జాతీయ రహదారి అండర్‌పాస్ వంతెన కింద తోటి పిల్లలతో ఆడుకునేందుకు వచ్చిన కొరివి లోకేష్‌పై దాడి చేసి గాయపరిచినాయి.

### ప్రమాదకరం.. ప్రాణాంతకం...

కుక్క కరిస్తే వచ్చే వ్యాధి రేబిస్, దీనికి టీకా తీసుకోకపోతే పక్షవాతం కోమా చివరకు మరణం వరకు వెళ్లే ప్రమాదం ఉందని నిపుణులు పేర్కొన్నారు. కుక్క కరిచినప్పుడు దాని దంతాలు శరీరంలోపలికి వెళ్లి వైరస్ సోకుతుంది. ఇలాంటి సమయంలో రేబిస్ టీకా తీసుకోవాలి. లేకుంటే ప్రాణపాయ పరిస్థితికి చేరుకునే ప్రమాదం ఉంది. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు గ్రామసింహాలను అరికట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# సోయం బాబురావుపై చర్యలు తీసుకోవాలి

**ఆత్మకూర్ఎస్, జూలై 31, ప్రభాతవార్త:**

బంజారా గిరిజనులను ఎస్టీ జాబితా నుండి తొలగించాలంటూ ఆదిలాబాద్ ఎంపీ సోయం బాబురావు వ్యాఖ్యానించడం సిగ్గుచేటని టీబీఈఎస్ఎస్ జిల్లా అద్యక్షులు సోమని అన్నారు. సోమవారం ఆత్మకూర్ఎస్ మండల పరిషత్ కార్యాలయం వద్ద టీబీఈఎస్ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాజ్యంబద్ధంగా వేషబాషలు, జీవన విధానం సంస్కృతి సాంప్రదాయాలు అనుకూలంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన విధంగా గిరిజనులకు ఎస్టీ రిజర్వేషన్ కల్పించాలని ఆయన అన్నారు. కనీస పరిజ్ఞాన లేని పార్లమెంట్



సభ్యులు సోయం బాబురావు రాజ్యాంగ విలువలను తెలుసుకోకుండా గిరిజనుల పట్ల ఈ విధంగా మాట్లాడడంపై తీవ్రంగా ఖండిస్తున్నామని అతనిపై చర్యలు తీసుకోవాలంటూ ఆయన తెలిపారు. బీజేపీ ప్రభుత్వం బాబురావును భర్తరఫ్ చేసి బీజేపీని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మల్సూ ర్ నాయక్, దారాసింగ్, శంకర్‌నాయక్, రవీందర్‌నాయక్, బాబురావు, చందునాయక్, సోమన్న పాల్గొన్నారు.

# తెలంగాణలో ఆమ్ ఆద్మీ పార్టీని అధికారంలోకి తీసుకువస్తాం

**సూర్యాపేట రూరల్, జూలై 31 ప్రభాతవార్త**

తెలంగాణలో ఆమ్ ఆద్మీ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చే విధంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా ఇంచార్జి డాక్టర్ కల్లేపల్లి నరేష్ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జిల్లా కమిటీని నల్లగొండ పార్లమెంట్ కన్వీనర్ ఎండి అఫ్జల్ సూచన మేరకు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భావి భారత ప్రధాని అరవింద్ కేజ్రీవాల్ నాయకత్వాన్ని బలపర్చి తెలంగాణ రాష్ట్రంలో ఆమ్ ఆద్మీ పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. గడప గడపకు ఆమ్ ఆద్మీ పార్టీని తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. అదే విధంగా రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో సూర్యాపేట నియోజకవర్గంలో పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులుగా దాసరి వెంకన్న,



జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చందా రవికకుమార్, జిల్లా కార్యదర్శిగా చింతమళ్ల కళ్యాణి, జిల్లా మహిళా వింగ్ ప్రెసిడెంట్ చింతమళ్ల శ్రీలతను ఎను న్నకున్నారు. ఈ సందర్భ ంగా వారికి నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొచెర్ల ప్రసాద్, కొచ్చెర్ల మధు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తహసీల్దార్‌కు వినతి

**పెన్‌పహాడ్, జూలై 31 ప్రభాతవార్త**

సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామపంచాయితీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె 26వ రోజుకు చేరింది. సోమవారం గ్రామపంచాయితీ కారి ్మకులు తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తహసీల్దార్ శేషగిరిరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయితీ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు ధనియాకుల శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామపంచాయితీ కార్మికుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత 26 రోజులుగా కార్మికులు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమన్నారు. కార్మికులందరినీ రెగ్యులర్ చేయడంతో పాటు జీవో 60 ప్రకారం వేతనాలు అమలు చేయాలని, మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయడంతో పాటు కారోబార్, బిల్ కలెక్టర్‌లను సహాయ కార్యదర్శులుగా గుర్తించాలన్నారు. కార్మికులకు పీఎఫ్,




ఈఎస్ఐ, ప్రమాద భీమా సౌకర్యంతో పాటు హెల్త్ కార్డులు మంజూరు చేయాలన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని లేని పక్షంలో సమ్మెను మరింత ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రణపంగ వెంకన్న, పంచాయితీ కార్యదర్శులు నకిరేకంటి నరసయ్య, మట్టయ్య, ముత్తమ్మ, దూదియా, భీమ్లా, నాగరాజు, శ్రీనివాస్, రేణుక పాల్గొన్నారు.

# గాలికుంట వ్యాధి నివారణ టీకాలను సద్వినియోగం చేసుకోవాలి

**ఆలేరు, జూలై 31, ప్రభాతవార్త:**

గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీప్రసాద్ అన్నారు. సోమవారం ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో ప్రతి రైతు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, పాడి పశువులను గాలికుంటు వ్యాది రాకుండా కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాదికారి పెండెం శ్రీనివాస్, పశువైద్య సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట వార్త

# గౌడ జనహక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులుగా కారింగుల శ్రీనివాస్‌గౌడ్

**మోతె, జూలై 31, ప్రభాతవార్త:**



గౌడ జనహక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులుగా మోతె మండలం రాఘవపురం ఎక్స్ రోడ్డు గ్రామానికి చెందిన కారింగుల శ్రీనివాస్‌గౌడ్ నియమితులయ్యారు. హైదరాబాద్‌లోని రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అద్యక్షులు ఎలికట్టే విజయ్‌కుమార్‌గౌడ్ సమక్షంలో ఏకగ్రీవంగా ఎనుకున్నట్లు తెలిపారు. కారింగుల శ్రీనివాస్ మాట్లాడుతూ గౌడ కులస్తుల సంక్షేమం కోసం, వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తన నియమకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బిక్కి బుచ్చయ్యగౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చౌగోని శ్రీనివాస్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి చిత్తలూరి విజయ్‌కుమార్‌గౌడ్, జిల్లా కార్యదర్శి అయితగాని జగన్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు సోమన్నగౌడ్, శిగా జానయ్యగౌడ్, కోశాదికారి నూకునూరి అశోక్‌గౌడ్, మోతె మండల అద్యక్షులు మామిడి సీతారాములుగౌడ్, ప్రధాన కార్యదర్శి కేసగాని వెంకన్నగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# భద్రతకు మార్గదర్శకంగా నిలవడం షీ టీమ్స్ ఉద్దేశం

**ఆలేరు, జూలై 31, ప్రభాతవార్త:**




భద్రతకు మార్గదర్శకంగా నిలవడమే షీ టీం ప్రధాన ఉద్దేశం అని భువనగిరి డివిజన్ షీ టీంకు చెందిన అధికారి రంగారావు అన్నారు. సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆలేరులో జరిగిన షీ టీం అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. స్నేహ పూర్వకమైన పోలీస్ సింగ్ అందించాలనే లక్ష్యంతో, మహిళలకు పూర్తి సురక్షితమైన, భద్రమైన వాతావరణం అందించాలనే ఆలోచనలు షీ టీం ప్రత్యేకతలు అని తెలిపారు. చైల్డ్ అబ్యూజింగ్, హ్యూమన్ ట్రాపికింగ్, బాల్య వివాహాలు, గుడుటచ్ బ్యాడ్ టచ్, సైబర్ క్రైమ్ తదితర సమస్యల పట్ల షీ టీమ్స్ స్పందిస్తామని అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 341 షీ టీంలు పనిచేస్తున్నాయని తెలిపారు. బాలికలకు ఏ విధమైన ఇబ్బంది కలిగిన షీ టీంలకు ఫోన్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు శ్యాంసుందర్, ఎన్సీసీ అధికారి దూడల వెంకటేష్, కోటగిరి శేఖర్, హరనాథ్‌రెడ్డి, మంద సోమరాజు, యోగేశ్వర్‌రావు, మురళి, కాజా అలీ, నవీన్, సాంబశివ, వేణు, విజయలక్ష్మి, మేరీ స్వరూపరాణి, కవిత, మీరా, దుర్గమ్మ, సక్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

**ఆలేరు, జూలై 31, ప్రభాతవార్త:**

సీఎం కేసీఆర్ జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అని ఆలేరులో టీయూడబ్ల్యూ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ఆలేరులోని రహదారి బంగ్లాలో పోస్ట్ కార్డు ఉద్యమ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన మాటకు కట్టుబడి, జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, హెల్త్ కార్డులు అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని, జర్నలిస్ట్ లపై జరుగుతున్న దాడులను అరికట్టాలన్నారు. జిల్లా కమిటీ సభ్యులు యేలుగల కుమారస్వామి, ములకల రవి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి. మాదవ్‌రెడ్డి, తోట మల్లయ్య, ఖుర్షీద్‌పాషా, కొరుటూరు ఉపేందర్, వంగరి శివకుమార్, బైరి విశ్వనాథం, సామల సిద్దులు, మంచన మల్లేశం, ఎర్రోజు రాజులు తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి నరసింహా మా మొర ఆలకించు స్వామి

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త ::**

సీఎం కేసిఆర్ కేబినెట్ మీటింగ్‌లో ఉపాధి హామీ ఉద్యోగులకు పే స్కేల్ అమలు చేసి తమ డిమాండ్‌లను నెరవేర్చాలని కోరుతూ యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారి వైకుంఠ ద్వారం వద్ద 101 కొబ్బరికాయలు కొట్టి పలు డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని స్వామి వారి హుండీలో వేశారు. ఎంజీఎన్ఆర్ఈజీఏ ఉపాధి హామీ ఉద్యోగులు, సెర్ప్ ఉద్యోగులకు అమలు చేసిన పే స్కేల్ అమలు చేయాలని కోరుతూ వినతిపత్రం హుండీలో వేసి కొబ్బరికాయలు కొట్టారు. ఉపాధి హామీ ఉద్యోగులు క్యాబినెట్ మీటింగ్‌లో సీఎం నిర్ణయం తీసుకుని తమ డిమాండ్‌లను నెరవేర్చి న్యాయం జరిగేలా చూడాలని నరసింహాస్వామి వారిని దర్శించుకుని మొక్కుకున్నామని ఉద్యోగులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జేఏసీ చైర్మన్



సంపత్‌కుమార్, గౌరవ సలహాదారు వై. శ్యామల, కో. చైర్మన్ ఏ. నారాయణ, బీ. రాజశేఖర్, కే. రమేష్, పీ. వెంకటేష్, యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధి హామీ అదనపు కార్యక్రమ అధికారులు, ఇంజనీరింగ్ కన్సల్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## భువనగిరిలో కాంగ్రెస్ బలంగా ఉంది

**వలిగొండ, ప్రభాతవార్త :**

భువనగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలవడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నారు. సోమవారం స్థానిక సాయిగణేష్ ఫంక్షన్‌హాల్‌లో తుమ్మల యుగేందర్‌రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ మండల కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామాంజనేయులుగౌడ్, పోత్నక్ ప్రమోద్‌కుమార్‌లు, స్థానిక నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఒక సముద్రం లాంటిదని ఒక్క అనిల్‌కుమార్‌రెడ్డి మారినంత మాత్రాన పార్టీకి నష్టం ఏమీ లేదని, కాంగ్రెస్ అభిమానులు మాత్రం ఎక్కడికి వెళ్లలేదని, అందరూ కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నారని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధైర్య పడవద్దని అన్నారు. రాబోయే ఎన్నికల్లో భువనగిరిలో కాంగ్రెస్ పార్టీ



గెలుపుకు ప్రతి కార్యకర్త పట్టుదలతో ధైర్యంగా ముందుకు వెళ్ళి కాంగ్రెస్ పార్టీ మెనిఫెస్టో గతంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వాకిటి అనంతరెడ్డి, కందాల రామకృష్ణారెడ్డి, కసుభ శ్రీనివాస్, గుండు దానయ్య, బడుగు సత్యనారాయణ, పలుసం సతీష్, వంగాల అశోక్, మునుకుంట అశోక్, పంజాల అశోక్, రేకల ప్రభాకర్, పబ్బు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పొర్లు దండాలు చేస్తూ నిరసన వ్యక్తం చేసిన గ్రామపంచాయతీ కార్మికులు

**తుర్కపల్లి ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెలో భాగంగా 27వ రోజు పొర్లు దండాలు పెట్టుకుంటూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్మికుల మండల అధ్యక్షుడు పల్లెపాటి లక్ష్మీనరసింహ మాట్లాడుతూ.. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామికి పొర్లు దండాలు పెట్టుకుంటూ గ్రామపంచాయతీ కారోబార్లు, సిబ్బంది డిమాండ్లను నెరవేర్చాలని వేడుకుంటూ నిరసన వ్యక్తం చేసినట్లు తెలిపారు. లక్ష్మీనరసింహస్వామి దయతో కేసీఆర్‌కు బుద్ధి మారి తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎరుకల స్వామి గౌడ్, ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, కోశాధికారి కృష్ణ, ప్రచార కార్యదర్శి శేఖర్, కార్యవర్గ సభ్యులు పలుగుల ప్రశాంతి,



బాలాజీ, మల్లేశం, సురేష్, చంద్రయ్య, వెంకులు, బిక్షపతి, అనిత, సుగుణమ్మ, మంజుల, సుశీల, లక్ష్మీ, ఎల్లమ్మ, కరుణాకర్, లక్ష్మీరాజయ్య, కనకయ్య, ఆశీర్వాదం మల్లమ్మ, ఎల్లమ్మ, గణేష్, బుచ్చా నాయక్, బచ్చు యాదమ్మ, పోచమ్మ, లక్ష్మీ, మంగ, నరసింహులు, లక్ష్మయ్య, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## కుల వివక్షత చూపినా,కులం పేరుతో దూషించినా ఫిర్యాదు చేయండి

**మోత్కూరు ప్రభాతవార్త:**

జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మోత్కూరు మండలంలోని పొడిచెడు గ్రామంలోని ఎస్సి కమ్యూనిటిహాల్ దగ్గర ఆర్ఐ దాసరి శ్రీనువాసు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌరహక్కుల దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జిల్లాల ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ దాసరి తిరుమలేష్ మాట్లాడుతూ.. గుడిలో బడదిలో తదితర సందర్భంలల్లో సమానత్వం చూపకపోయినట్లయితే ఇంకే కారణాలతోనైనా కుల వివక్ష చూపి దూషించిన, దాడులు చేసిన వెంటనే అట్టి వ్యక్తులపై పోలీస్‌లకు ఫిర్యాదు చేయ్యాలని, అట్టి వ్యక్తులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు అవుతాయని, ఎవ్వరికీ భయపడాల్సిన అవసరం లేదన్నారు. ఫిర్యాదు దారులకు జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ అండగా ఉంటుందని, ఇతర ప్రయోజనాల కోసం మాత్రం ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను వాడొద్దని, వాడినట్లు అయితే కేసులు ఫాల్స్ అయ్యి ఫిర్యాదు దారులు ఇబ్బంది పడే అవకాశం ఉందని తెలియజేస్తూ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ప్రభుత్వ పరంగా అందజేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని పలు అంశాలు తెలియజేశారు. సర్పంచ్ మధు మాట్లాడుతూ.. దళిత కాలనీ అభివృద్ధికి నిరంతరం పాటుపడితున్నామని, మా గ్రామ దళితుల అన్ని రంగాలల్లో చైతన్య వంతులుగా కావడం కోసం మా వంతు తోడ్పాటు అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పేలపూడి మధు, ఎంపిటీసీ దీటీ సంధ్య సందీప్, ఎస్ఐ ఏమిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, ఏఎస్‌డబ్ల్యూఓ ప్రసన్న, పీఏసీఎస్ డైరెక్టర్ జిట్ట లక్షయ్య, పొడిచెడు పంచాయతీ సెక్రటరీ, అనసూయ, హెడ్ కానిస్టేబుల్ శ్రీశైలం, వీఆర్‌ఓలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం పలువురు దళితులు చెప్పిన పలు సమస్యలను పరిశీలించారు.

# మున్సిపాలిటీ అభివృద్ధిలో మోత్కూరు ముందంజ

**మోత్కూరు, ప్రభాతవార్త :**

మోత్కూరు పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి అధ్యక్షతన మున్సిపల్ సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రి మేఘారెడ్డి మాట్లాడుతూ .. మున్సిపాలిటీల అభివృద్ధిలో మోత్కూరు ముందుంజలో ఉందని అన్నారు. గతంలో పశువుల ఆసుపత్రిను, హెల్త్ సబ్ సెంటర్‌గా ఏర్పాటు చేయుటకు తీర్మానించడం జరిగిందని అన్నారు. అదేవిధంగా మున్సిపాలిటీ పరిధిలో చెత్త సేకరణ నిమిత్తం మరొక ట్రాక్టర్ ట్రాలీ కొనుగోలు చేయుటకు, మున్సిపాలిటీ పరిధిలో వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉన్నందున వీధి కుక్కల నివారణ చర్యలు తీసుకోవాల్సిందిగా చర్చించారు. మోత్కూరు పట్టణంలో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ లైట్లకు నూతన మీటర్‌లు ఏర్పాటు చేయుటకు, స్ట్రీట్ లైట్స్ పని చేయడం లేదని, దానికి తగు చర్యలు




తీసుకోవాల్సింది చర్చించారు. కొండగడప, బుజిలాపురంలలో మంజూరైన స్మశాన వాటిక పనులు చేయుటకు కాంట్రాక్టర్‌లు రాకపోవడం వలన ఈ స్మశాన వాటిక పనులు పూర్తి చేయడానికి తగు చర్యలు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సీ. శ్రీకాంత్, వైస్ చైర్మన్ బొల్లేపల్లి వెంకటయ్య, అన్ని వార్డుల కౌన్సిలర్‌లు, కో. ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.




## జనాభా ప్రాతికదన టికెట్లు కేటాయించాలి

**ఆలేరు, జూలై 31, ప్రభాతవార్త:**



వచ్చే ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు ప్రాతిపదికన తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 85శాతం ఉన్న బీసీలకు టికెటు కేటాయించాలని కేవైసీ ఫౌండర్ అధ్యక్షురాలు జెన్నే వెన్నెల అన్నారు. సోమవారం స్థానిక పట్టణ కేంద్రంలో రహదారి బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా మాట్లాడుతూ బహుజనులు అధికారంలోకి రాకపోవడం చాలా బాధకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఆలేరు నియోజకవర్గంలో బీసీలు ఎక్కువగా ఉన్నప్పటికీ ఓసీ నాయకుల చలామణి చేస్తున్నారని విద్దూరపోయారు. ఈ పార్టీలో ఎస్సీ, ఎస్టీ ఓబీసీ మైనార్టీలను జెండాలు మోయడానికి, కట్టడానికి ఉపయోగించుకుంటున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మల్లెల శ్రీకాంత్, ఉట్కూరి సురేస్, అంగడి ఆంజనేయులు, కర్రె అజయ్, కండ్రాజ్ శివ,దాగిడే అనిల్, చిన్నం రాజు, జూకంటి గణేస్, బండి వెంకటేస్, పర్రె రమేస్, జూకంటి మధు తదితరులు పాల్గొన్నారు.

## పార్కు పనులను పరిశీలించిన యాదాద్రి మున్సిపల్ చైర్మన్

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :**



యాదగిరిగుట్ట పట్టణ గుండ్లపల్లి నర్సరీ యాదగిరిపల్లి 2వ వార్డులో బీసీ కాలనీ 5 వార్డులో నూతనంగా అభివృద్ధి చేస్తున్న పార్కులను యాదాద్రి మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధాహేమేందర్‌గౌడ్ సోమవారం పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్ అధికారులు, 5వ వార్డు కౌన్సిలర్‌లు గుండ్లపల్లి వాణిభరత్, పార్కుల సూపర్‌వైజర్‌ల ఎలంధర్, వర్క్ ఇన్స్‌పెక్టర్ సాయి, తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాల విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పించండి

**మోత్కూరు, ప్రభాతవార్త :**

మోత్కూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పించాలని జిల్లా కలెక్టర్ పమలా సత్పథికి యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు మందుల సురేష్ సోమవారం వినతిపత్రాన్ని సమర్పించారు. మోత్కూరు మండల పరిధిలోని నాలుగు మండలాల నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువు కోసం ఇక్కడికి వస్తున్నారని, వారికి బస్సు సౌకర్యం లేక విద్యార్థులు వారి చదువులను మధ్యలోనే అపుతున్నారని, వారికి మోత్కూరులో ఉన్న ఎస్సీ, బీసీ హాస్టల్‌లలో వసతి కల్పించాలని ఆ వినతిపత్రంలో పేర్కొన్నట్లు సురేష్ వివరించారు.

## కేంద్ర సాంస్కృత భాషాభివృద్ధికి అభ్యర్థులు ఎంపిక

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :**

కేంద్ర సంస్కృతి విద్యాలయం న్యూఢిల్లీ ఇటీవల సాంస్కృతభాషాభివృద్ధికై ప్రవేశపెట్టిన నూతన పథకానికి యాదాద్రి దేవస్థానం సాంస్కృతిక పాఠశాలలోని కొందరు అభ్యర్థులు ధరఖాస్తు చేసుకోగా కేంద్రీయ సంస్కృతిక విద్యాలయం ధరఖాస్తుదారులకు కొన్ని పరీక్షలను సోమవారం నిర్వహించారు. ఈ పరీక్షలలో ముగ్గురు అభ్యర్థులు తాత్కాలిక పద్ధతిన ఎంపికయ్యారు. దీంతో న్యూఢిల్లీ బర్.సీఎస్‌యూ/36010/872/ఎస్ -2/1440 అనే నెంబర్ గల లేఖ ద్వారా వారు ఎంపికైట్లు ఉత్తర్వులు జారీ చేసింది. ఎంపికైన వారిలో ఇంగ్లీష్ భాషకై కే. భారతి, సాంస్కృతిక భాషకు డా. సుభాష్ చంద్రబోస్, ఎస్. నరసింహారెడ్డిలు ఉన్నారు. వీరికి దేవస్థాన అధికారులు, సిబ్బంది, యాదగిరిగుట్ట పట్టణ వాసులు అభినందనలు తెలియజేశారు.

## న్యాయవాది హత్యను నిరసిస్తూ విధులను బహిష్కరించిన న్యాయవాదులు

తుంగతుర్తి 31 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌లోని అద్దంకికి చెందిన న్యాయవాది విటల్ బాబును హత్య చేయడాన్ని నిరసిస్తూ సోమవారం మండల కేంద్రంలో న్యాయవాదులు తుంగతుర్తి బార్ అసోషియేషన్ ఆధ్వర్యంలో విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోషియేషన్ అధ్యక్ష కార్యదర్శులు జిల్లా కుమారస్వామి, తాళ్లపెల్లి సత్యనారాయణలు మాట్లాడుతూ న్యాయవాదులను వ్యక్తిగతంగా హత్య చేయడం సరైన పద్ధతి కాదని ఆయన హెచ్చరించారు. ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కార మార్గాలు చాలా ఉన్నాయని వాటిని కాదని న్యాయవాదులపై హత్యలకు పాల్పడడం సబబు కాదన్నారు. న్యాయవాదిని హత్య చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి దుండగులను కఠినంగా శిక్షించాలని కోరారు. న్యాయవాదులపై దాడులకు పాల్పడుతున్న దుండగులను శిక్షించేందుకు తక్షణమే న్యాయవాదులకు అడ్వకేట్ ప్రొటెక్షన్ చట్టాన్ని తెచ్చి



అమలుపరచాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బార్ అసోషియేషన్ మాజీ అధ్యక్షులు అన్నెపర్తి జ్ఞానసుందర్, న్యాయవాదులు కుంభం రణధీర్, హరిచరణ్, సహాయ కార్యదర్శి రాజారామ్, కోశాధికారి సతీష్, లైబ్రెరియన్ సెక్రటరీ ప్రతాప్, నాగరాజు, రవికుమార్, అనిల్‌కుమార్, వజీర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శిశువు జన్మించిన గంటలోపే తల్లిపాలు పట్టించాలి

త్రిపురారం,31జులై,ప్రభాతవార్త:

ప్రసవించిన గంటలోపే శిశువుకు తల్లి(ముర్రు) పాలు పట్టాలని మండల వైద్యాధికారి డాక్టర్ ఆర్.శంకర్ అన్నారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో తల్లిపాలవారోత్సవం సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిడ్డ జన్మించిన గంటలోపు నిద్రలోకి జారుకుంటుందని,వెంటనే తల్లి పాలు పట్టించాలని అన్నారు.శస్త్రచికిత్సలో శిశువు జన్మిస్తే కంగారు పద్ధతిలో బిడ్డకు పాలిచ్చి వారిని ఆరోగ్యవంతమైన శిశువుగా చేయవచ్చన్నారు.అనంతరం సిడిపివో చంద్రకళ మాట్లాడుతూ రోగనిరోధక శక్తి పెరిగేందుకు జన్మించిన గంటలోపే తల్లిపాలు ఇవ్వాలన్నారు.



ఈ క్యాక్రమంలో వైద్యారోగ్యశాఖ సూపర్వైజర్ కమలమ్మ, ఐసిడిఎస్ సూపర్వైజర్ ఫరీదాబేగం, ఏఎన్ఎం.లీలావతి,అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

### ఆరాధ్య ఫౌండేషన్ నూతన కమిటీ ఎన్నిక

నూతనకల్ 31 ప్రభాతవార్త

ఆరాధ్య ఫౌండేషన్ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆరాధ్య ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మెన్ తాడోజు వాణి శ్రీకాంత్‌రాజ్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో మండల అధ్యక్షునిగా రామచంద్రయ్య, ఉపాధ్యక్షునిగా పాల్వాయి పరశురాం, యూత్ అధ్యక్షులుగా శివకోటి సోమేశ్వర్, ఉపాధ్యక్షులుగా అందెం వెంకటేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆచారి వెంకన్న, రాము, జైపాల్ నాయక్, నాగేంద్రచారి, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### విద్యుత్‌షాక్‌తో గేదె మృతి

ఆత్మకూర్‌ఎస్, జూలై 31, ప్రభాతవార్త:

మండల పరిధిలోని కందగట్ల గ్రామ సమీపంలో మేతకని వెళ్లిన గేదె ఆదివారం సాయంత్రం విద్యుత్‌షాక్‌తో మృతి చెందినది. గ్రామానికి చెందిన రాజబోయిన శ్రీనివాస్‌యాదవ్ గేదె మేతమేస్తూ సమీపంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫారం వద్ద నేలపై ఉన్న ఎర్త్‌వైర్‌కు తాకడంతో విద్యుత్‌షాక్‌తో మృతి చెందింది. గేదె విలువ సుమారు 50 వేల రూపాయిలు ఉంటుందని బాధితులు తెలిపారు.

### నిరుపేద గిరిజన కుటుంబానికి ఓజో ఫౌండేషన్ ఆర్థిక చేయూత

మఠంపల్లి జూలై 31 ప్రభాతవార్త

మండలంలోని భీమ్లాతండాకు చెందిన పానుగోతు కాములు కొన్నిరోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. సోమవారం ఓజో ఫౌండేషన్ నియోజకవర్గ ఇంఛార్జ్ కుక్కల వెంకన్న వారి కుటుంబసభ్యులకు రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ నియోజకవర్గవ్యాప్తంగా నిరుపేద కుటుంబాలకు రఘు అన్న చేయూత ద్వారా అండగా ఉండటం జరుగుతుందని, నియోజకవర్గవ్యాప్తంగా పాఠశాలలకు, దేవాలయాలకు ఆర్థికంగా సహకరించడమే గాకుండా నిరుపేదలకు అండగా ఉంటూ ప్రజల మన్ననలు పొందుతున్న రఘు అన్నకు ప్రతిఒక్కరు రానున్న ఎన్నికలలో అండగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఓజో ఫౌండేషన్ సభ్యులు సాదానోతు రవి, రాజు, మట్టపల్లి, మోతీలాల్, సుధాకర్, సాయిబాబా, రమేష్, గోపి, సైదులు, వినయ్,సాయి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

### పోలీస్ గ్రీవెన్స్ డే ద్వారా బాధితలకు భరోసా

సూర్యాపేట క్రైం, ప్రభాతవార్త, సోమవారం:

పోలీస్ గ్రీవెన్స్ డే ద్వారా బాధితులకు భరోసా లభిస్తుందని జిల్లా ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం నందు నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి 10 ఫిర్యాదు దారులు రాగా, ఫిర్యాదుదారులతో ఆయన మాట్లాడి ఫిర్యాదులను పరిశీలించి తక్షణమే చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.

## ఘనంగా తీజ్ పండుగ

త్రిపురారం,31జులై,ప్రభాతవార్త:



శ్రావణమాసాన్ని పురస్కరించుకుని గిరిజనులు తమ సంప్రదాయ పండుగ అయిన తీజ్(మొలకల)పండుగను జరుపుకుంటారు. అందులో భాగంగా మండలంలోని కాన్యతండాలో సోమవారం అవివాహితులైన యువతులు, మహిళలతోసహా గిరిజనులు సంప్రదాయమైన దుస్తుల్లో, సంప్రదాయ నృత్యాలతో మొలకల బుట్టలు తలపై పెట్టుకుని తమను ఆయురారోగ్యాలు,సుఖశాంతులు, పాడిపంటలతో చల్లగా చూడాలని తమ ఆరాధ్యదైవమైన" యాడి" ని ప్రత్యేకంగా పూజించారు.తండాలోని పెద్దలందరూ తీజ్ పండుగ ప్రత్యేకతను వివరించారు.

### వరదల వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

నూతనకల్ 31 ప్రభాతవార్త

గతంలో ఎన్నడు లేని విధంగా భారీ వర్షాలు వరదల కారణంగా రైతాంగం పెద్ద ఎత్తున నష్టపోయిన వారిని వెంటనే ఆదుకోవాలని ఐఎఫ్‌టియు జిల్లా ఉపాధ్యక్షులు జిల్లా సహాయ కార్యదర్శి కునుకుంట్ల సైదులు, దేశోజు మధులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం దంతాలపల్లి సూర్యాపేట రోడ్డుపై ధర్నా చేసి నిరసన వ్యక్తం చేసిన అనంతరం మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్, ఉమ్మడి ఖమ్మం, కరీంనగర్, గోదావరి ప్రాంతంలో వరదల్లో ప్రజలు కొట్టుకపోయి చనిపోయారని అన్నారు. వెంటనే ప్రభుత్వం చనిపోయిన కుటుంబాలకు రూ.25 లక్షల ఎక్స్‌గ్రేసియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా నష్టపోయిన వరి, పత్తి తదితర పంటలకు ఎకరాకు రూ.25 వేలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. పాత క్రాప్ లోన్లను రద్దు చేసి కొత్త రుణాలు అందించాలని నకిలీ విత్తనాలను అరికట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆకాల వర్షం వరదల కారణంగా జిల్లాలో కొట్టుకపోయిన రోడ్లను, బ్రిడ్జిలను పునర్నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు నర్సిరెడ్డి, పివైఎల్ జిల్లా సహాయ కార్యదర్శి రమేష్, పిడిఎస్‌యు డివిజన్ కార్యదర్శి భరత్, పార్టీ నాయకులు భూపాల్‌రెడ్డి, వీరమల్లు, అశోక్, మల్లయ్య, సంతు, సోమయ్య, గంగయ్య, వెంకటయ్య, పాపయ్య, అశోక్‌రెడ్డి, రాములు, మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి




### పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

జాజిరెడ్డిగూడెం 31 ప్రభాతవార్త



పశువులకు ప్రభుత్వం ఉచితంగా అందించే గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను తప్పనిసరిగా వేయించాలని ఎంపిపి మన్నె రేణుక లక్ష్మినర్సయ్య యాదవ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని కుంచమర్తి గ్రామంలో గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ అర్జున్, సర్పంచ్ ఉగ్గం ఉపేంద్ర లింగరాజు, గ్రామశాఖ అధ్యక్షులు దుబ్బాక ఎల్లంరాజు యాదవ్, సిబ్బంది పద్మ, యాకయ్య, స్వప్న, బిఆర్ఎస్ నాయకులు వెంకన్న, లింగయ్య, ముదిగొండ వెంకన్న, సాయి, చందు తదితరులు పాల్గొన్నారు.

### పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

తుంగతుర్తి 31 ప్రభాతవార్త

పశువులకు ప్రస్తుత సీజన్‌లో వ్యాధులు ప్రబలే అవకాశమున్న దృష్ట్యా ప్రభుత్వం ఉచితంగా అందించే గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను తప్పనిసరిగా వేయించాలని ఎంపిపి గుండగాని కవిత రాములుగౌడ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని వెలుగుపల్లి గ్రామంలో గాలికుంటు



వ్యాధి నివారణ టీకాలు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ నరేష్, డాక్టర్ రవి, ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, సర్పంచ్ మామిడి వెంకన్న, ఎంపిటిసి కవిత, నాయకులు గుండగాని రాములుగౌడ్, రాములు, జలందర్‌తో పాటు రైతులు తదితరులు పాల్గొన్నారు.

### పేద విద్యార్థికి ఆర్థికసాయం

తిరుమలగిరి 31 ప్రభాతవార్త

తిరుమలగిరి మండల కేంద్రానికి చెందిన పేద వైశ్య విద్యార్థికి పై చదువుల కోసం దాత ఇమ్మడి సోమనర్సయ్య సహకారంతో సోమవారం ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు మంద పద్మారెడ్డి మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివి పై స్థాయికి చేరుకోవాలని కోరారు. లయన్స్ క్లబ్ నుండి మరిన్ని సహకారాలు అందిస్తామని ఎల్లప్పుడు మీకు అందుబాటులో ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కందుకూరి లక్ష్మయ్య, కోశాధికారి డాక్టర్ సురేష్ యాదవ్, సభ్యులు కాకి వెంకటరెడ్డి, ఇమ్మడి వెంకటేశ్వర్లు, జలగం రామచంద్రన్‌గౌడ్, కాలియా, తునికిపాటి రాంబాబు, అయిత శ్రీనివాస్ పాల్గొన్నారు.

### జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం

తిరుమలగిరి 31 ప్రభాతవార్త

తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని సిసి రోడ్లలో నాణ్యత లోపించిందని సిసి రోడ్డు కాంట్రాక్టర్, అధికారులు ఇద్దరు కుమ్మక్కై ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ వారి ఇష్టం వచ్చినట్లు సిసి రోడ్లు వేస్తున్నారని జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిసి రోడ్లలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని వేసిన సిసి రోడ్లను క్వాలిటీ అధికారులచే విచారణ జరిపించాలని సంబంధిత కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

# పెంచికల్‌దిన్నె ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో చెట్లను నరికివేత

## - హరితహారంలో నాటిన చెట్లు నరికివేతతో స్థానికుల ఆగ్రహం

నేరేడుచర్లటౌన్ జూలై 31 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణ కోసం, పచ్చదనం పెంపుకు ప్రతి సంవత్సరం హరితహారంలో కోట్లాది రూపాయలు వెచ్చించి మొక్కలు నాటుతుండగా నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్నె ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో సోమవారం ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా చెట్లు నరికి వేయడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా మరమ్మతుల పేరుతో నిబంధనలకు తిలోదకాలిచ్చి పచ్చనొట్లను నరికి వేస్తున్నారు. మండలంలోని పెంచికల్‌దిన్నె ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆవరణలో పర్యావరణ పరిరక్షణ కోసమొక్కలు నాటుతుంటే నాటిన మొక్కలను నరకడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. వాటిని ఆస్పత్రి సిబ్బంది,చేపట్టే అభివృద్ధి పనులకు అడ్డం వస్తే గ్రామ పంచాయితీ సర్పంచ్‌కు, అధికారులకు సమాచారం అందించి తీర్మానం చేసిన అనంతరం తొలగించాలి. లేదా ఉన్నతాధికారులకు



సమాచారం అందించాలి. వెంటనే చెట్లను నరికించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఎంపిటిసి ఎల్లబోయిన లింగయ్య, గ్రామస్థులు కోరుతున్నారు. వైద్యాధికారి వివరణ.. ఈ విషయమై వైద్యాధికారి సీతామహాలక్ష్మిని వివరణ కోరగా నేను ఆస్పత్రికి వెళ్లే సమయానికే చెట్లను నరికి ముక్కలుగా చేసి కిందపడేశారు. అదిచూసి ఆశ్చర్యపోయాను. దేని కోసం చెట్లను నరికారని సిబ్బందిని ప్రశ్నించగా ఆస్పత్రిలో కొనసాగుతున్న మైనర్ పనులకు అడ్డం వస్తున్నందున గుత్తేదారుడు కొట్టించినట్లు తెలిపారు. వారిపై గ్రహంవ్యక్తం చేసి వెంటనే తహసిల్దార్ సరితకు, ఉన్నతాధికారులకు సమాచారం అందించినట్లు తెలిపారు.

## ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

నేరేడుచర్లటౌన్ జూలై 31 ప్రభాతవార్త

ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని నేరేడుచర్ల ఎస్ఐ పరమేష్ హెచ్చరించారు. ఎస్ఐనేరేడుచర్ల మున్సిపాల్టీపరిధిలోని ప్రధాన రహదారుల్లో ట్రాఫిక్ నియంత్రణను పరిశీలించిన సందర్భంగా మాట్లాడుతూ ప్రధాన వీధుల్లోని దుకాణదారులు రహదారిలోగల డ్రైనేజీలను దాటి ఆక్రమించి వ్యాపారాలు నిర్వహించవద్దని హెచ్చరించారు. ఆర్టీసి బస్సులను నిలపడం కోసం నేరేడుచర్ల పట్టణంలోని మిర్యాలగూడ, హుజూర్‌నగర్ రోడ్డులో వారికి కేటాయించిన స్థలం వద్దనే డ్రైవర్లు బస్సులు ఆపాలని ఎస్ఐ సూచించారు. బస్సులు ఇష్టారాజ్యంగాఆపడంతో గమనించి డ్రైవర్లను హెచ్చరించారు. మరోసారి ట్రాఫిక్ నిబంధనలు



ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. పలు డిపో మేనేజర్లతో ఫోన్లలో మాట్లాడి బస్సుల నిలుపుదల కోసం కేటాయించిన స్థలంలోనే బస్సులను నిలిపే విధంగా డ్రైవర్లకు సూచించాలని కోరారు. డ్రైవర్లు, కండక్టర్లు తమ తోటి కార్మికులతో కలిసి ఏర్పాటు చే సుకున్న వాట్సప్ గ్రూప్‌లలో వారికి కూడా సమాచారం అందించాలని కోరారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది మధు, రామకృష్ణ, లక్ష్మీనారాయణ, నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల రక్షణ చట్టం తేవాలి

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 31 ప్రభాతవార్త

న్యాయవాదుల రక్షణ కొరకు న్యాయవాదుల రక్షణ చట్టాన్ని వెంటనే రూపొందించి అమలు చేయాలని బార్ అసోసియేషన్ న్యాయవాదులు డిమాండ్ చేశారు. విజయవాడలో న్యాయవాదిగా పని చేస్తున్న విటల్‌బాబును ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అద్దంకిలో ఆయన ప్రత ర్యర్థులు దారుణంగా హత్యకావించడానికి నిరసనగా సోమవారం హుజూర్‌నగర్‌న్యాయవాదులు తమ విధులను బహిష్కరించి హత్యను తీవ్రంగా ఖండిస్తూ కోర్టు ముందు నిరసన వ్యక్తం చేశారు.ఇటీవల కాలంలో నా ్యయవాదులపై దేశవ్యాప్తంగా భౌతిక దాడులు, హత్యలు జరుగుతుండటం పట్ల వారు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. న్యాయవాదుల జోలికి వస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని వారు హెచ ్చరించారు.తమ విధులు బహిష్కరణ కార్యక్రమానికి సహకరించవలసిందిగా కోరుతూ సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాంకుమా ర్, జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్‌లకు న్యాయవాదులు వినతిపత్రాలు



సమర్పించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, చనగాని యాదగిరి, బట్టిపల్లి ప్రవీణ్‌కుమార్, రమణారెడ్డి, చక్రాల వెంకటేశ్వర్లు, కొట్టు సురేష్, చనగాని మహేష్, రామలక్ష్మారెడ్డి, సైదాహుస్సేన్, పసుపులేటి వీరయ్య, నరేష్, పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, ఉదారి యాదగిరి, కుక్కడపు బాలకృష్ణ, కుక్కడపు సైదులు, చల్లా కృష్ణయ్య, సురేష్‌నాయక్, కుక్కడపు నరసింహారావు, మీసాల అంజయ్య, లతీఫ్, నారాయణరెడ్డి, జక్కుల వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల డిమాండ్లను నెరవేర్చాలి

జాజిరెడ్డిగూడెం 31 ప్రభాతవార్త

గ్రామపంచాయతీ కార్మికుల డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని బహుజన సమాజ్ పార్టీ సూర్యాపేట జిల్లా సీనియర్ నాయకులు దాసరి శీను డిమాండ్ చేశారు. సోమవారం అర్వపల్లిలో బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు చెరుకుపల్లి లక్ష్మణ్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ధర్నా నిర్వహించి అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులను రెగ్యులర్ చేయకుండా కనీసం వేతనం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పారిశుద్ధ్య కార్మికుల డిమాండ్లను నెరవేర్చకుంటే బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కార్మికులకు అండగా ఉంటూ నిరసన కార్యక్రమాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు మల్లెపాక వెంకటేష్, మండల కార్యదర్శి వెంకన్న, మండల మహిళ కన్వీనర్ సరోజ, గ్రామపంచాయతీ కార్మికులు కృష్ణ, ఉపాధ్యక్షులు శ్రీశైలం, నాగులునాయక్, శంకర్, యాకుబ్, ప్రవీణ్, భాషామియా, యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## టీకాలు సద్వినియోగం చేసుకోని పశు సంపదను కాపాడుకోవాలి

నాగారం 31 ప్రభాతవార్త



ప్రభుత్వం అందించే ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను సద్వినియోగం చేసుకోని పశు సంపదను కాపాడుకోవాలని ఎంపిపి కూరం మణి వెంకన్న అన్నారు. సోమవారం నాగారం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామంలో ఉచిత గాలికుంటు నివారణ టీకాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ పశువులలో గాలికుంటు వ్యాధి సోకకుండా టీకాలు తప్పనిసరిగా వాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు వైద్య పశు సంవర్ధక అధికారి శ్రీనివాసరావు, తుంగతుర్తి సహాయ సంచాలకులు రవిప్రసాద్, సర్పంచ్ గట్టు నరసింహారావు, మండల పశు వైద్యాధికారి బత్తుల రవి, జెవివో నాగరాజు, ఎల్ఎస్ఏ మురళి, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.




## గ్రామ పంచాయితీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలి

మేళ్ళచెరువు జూలై 31 ప్రభాతవార్త



స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో సోమవారం 26వరోజు గ్రామ పంచాయితీ సిబ్బంది సమ్మె కొనసాగించారు. వివిధ పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు వట్టెపు సైదులు, బోగాల మోహన్‌రెడ్డి, పోశబోయిన వెంకయ్య, పకీరారెడ్డి, అన్వర్ సమ్మె శిబిరంలో పాల్గొని మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి వట్టెపు సైదులు మాట్లాడుతూ గ్రామ పంచాయితీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని, వారి న్యాయమైన కోర్కెలను వెంటనే ఆమోదించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమ్మె శిబిరంలో సంఘ అధ్యక్షులు అన్నెవంగు వెంకటేశ్వర్లు, పసుపులేటి మల్లికార్జున్‌రావు, జనిగె వెంకటేశ్వర్లు, సంకూరి శ్రీనివాసరావు, కొడె సత్యం , చినవంగు కోటయ్య, సాదా వెంకన్న, కీతవరపు సైదులు, భూలక్ష్మి, మరియమ్మ, వనిత, రాణి, జ్యోతి, సీతమ్మ, కుమారి, ఉపేందర్, అప్పమ్మ, కిరణ్, నాగరాజు, సైదాచారి, మోషయ్య, వీరయ్య, కాశయ్య, రాజిరెడ్డి,భూక్య సైదా, చలమంచి వెంకటేశ్వర్లుతోపాటు అన్ని గ్రామాల గ్రామ పంచాయితీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నోటు పుస్తకాల పంపిణీ




నేరేడుచర్లటౌన్ జూలై 31 ప్రభాతవార్త

నేరేడుచర్ల లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మున్సిపాల్టీపరిధిలోని రాజీవ్‌నగర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థినీ విద్యార్థుల కు సోమవారం ఉచితంగా నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్స్ పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి, జోన్ చైర్మన్ బట్టు మధు, మాజీ అధ్యక్షులు సుంకరి క్రాంతికుమార్, ఉపాధ్యక్షు లు కర్రి సూరిబాబు, లయన్స్‌క్లబ్ సభ్యులు విశ్వనాథం, గంట రంగారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి నేతల ముందస్తు అరెస్ట్

నేరేడుచర్లటౌన్ జూలై 31 ప్రభాతవార్త

అకాల వర్షాల వలన నష్టపోయిన బాధిత కుటుంబాలను, ధ్వంసమైన ప్రాంతాలను పరిశీలించడం కోసం భారతీయజనతా పార్టీ రాష్ట్ర నాయకత్వం పర్యటనలో భాగంగా సోమవారం బిజెపి నేరేడుచర్ల పట్టణ, మండల నాయకులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు కొనతం లచ్చిరెడ్డి, మండల, పట్టణ అధ్యక్షులు పార్లపబోయిన విజయ్‌కుమార్, సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కొత్తూరు వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు తాళ్లూరి రమేష్‌నాయుడు, పట్టణ ఉపాధ్యక్షులు ఉరిమళ్ల రామ్మూర్తి, జూలూరి

# ఉరితాళ్లతో గ్రామపంచాయితీ కార్మికుల వినూత్న నిరసన

*మర్రిగూడ, జూలై 31 ప్రభాతవార్త*

సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామపంచాయితీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె 26వ రోజుకు చేరింది. సోమవారం మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో గ్రామపంచాయితీ కారి ్మకులు ఉరి తాళ్లతో నిరసన తెలిపారు. ఈ సందర్బంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య మాట్లాడుతూ గ్రామపంచాయితీ కార్మికుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత 26 రోజులుగా కార్మికులు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమన్నారు. కార్మికులందరినీ రెగ్యులర్ చేయడంతో పాటు జీవో 60 ప్రకారం వేతనాలు అమలు చేయాలని, మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయడంతో పాటు కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా గుర్తించాలన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి కార్మికుల సమస్యలు



పరిష్కరించాలని లేని పక్షంలో సమ్మెను మరింత ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వట్టిపల్లి హనుమంతు, ఊరిపక్క లింగయ్య, పెరుమాండ్ల మంజుల, పోలేపల్లి రాములు, నక్క నరసింహ, వంపు ముత్తమ్మ, సిలివేరు మహేష్, మైలారం నర్సింహ, గిరి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# పచ్చి గడ్డి తింటూ జిపి కార్మికుల నిరసన

*నాంపల్లి, జూలై 31 ప్రభాతవార్త*

సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామపంచాయితీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె 26వ రోజుకు చేరింది. సోమవారం మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయం ముందు గ్రామపంచాయితీ కారి ్మకులు ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా పచ్చి గడ్డి తింటూ నిరసన తెలిపారు. ఈ సందర్బంగా ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ గ్రామపంచాయితీ కార్మికుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత 26 రోజులుగా కార్మికులు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం శోచ ^నీయ మన్నారు. కార్మికులందరినీ రెగ్యులర్ చేయడంతో పాటు జీవో 60 ప్రకారం వేతనాలు అమలు చేయాలని, మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయడం తో పాటు కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా గుర్తించా లన్నారు. కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద భీమా సౌకర్యంతో పాటు హెల్త్ కార్డులు మంజూరు చేయాలన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని లేని పక్షంలో సమ్మెను మరింత ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామ



పంచాయితీ వర్కర్స్ యూనియన్, సిఐటియు మండల నాయకులు నాంపల్లి నరేష్, గాదెపాక మరియమ్మ, వెంకటయ్య, హరికృష్ణ, గణేష్, రవి, జైపాల్ రెడ్డి, ఉశయ్య, ఈరమ్మ, పార్వతమ్మ, అరుణ, సైదమ్మ, బిక్కు, మహ్మద్ బేగం తదితరులు పాల్గొన్నారు.

## మణిపూర్ ఘటనకు నిరసనగా క్రైస్తవుల శాంతియుత ర్యాలీ

*మర్రిగూడ, జూలై 31 ప్రభాతవార్త*

మణిపూర్‌లో యావత్ సమాజం సిగ్గుపడేలా ముగ్గురు మహిళలపై అత్యాచారం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని, ఈ సంఘటన జరిగి మూడు నెలలు గడుస్తున్నా దేశ ప్రధాని స్పందించకపోవడం భాదాకరమని మండల ఫాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు రెవరెండ్ బి. కృపాదానం ఆవేదన వ్యక్తం చేశారు. మణిపూర్ రాష్ట్రంలో ఘటనకు నిరసనగా సోమవారం మండల కేంద్రంలో క్రైస్తవులు శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ



మణిపూర్ రాష్ట్రంలో గత మూడు నెలలుగా కుకీ తెగకు చెందిన క్రైస్తవులపై దాడులు, హింసాకాండకు పాల్పడుతూ మహిళలపై అత్యాచారాలకు పాల్పడుతున్న వారిని ప్రభుత్వం అరెస్టు చేసి శిక్షించడంలో కేంద్ర, మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయన్నారు. మణిపూర్ రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడే విధంగా ప్రధాని మోదీ, కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఐ నాయకులు ఈదుల భిక్షంరెడ్డి, బూడిద సురేష్, ఫాస్టర్లు ఈద అబ్రహం, గ్యార ప్రకాష్, కృపాకర్, ప్రకాష్, ఏసురత్నం, అబ్రహం, వివిధ గ్రామాల ఫాస్టర్లు, ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సంఘీభావం తెలిపారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం

**- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి**

*మునుగోడు జూలై 31 ప్రభాతవార్త*

సిఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరంలాంటిదని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలపరిదిలోని పలువురు బాధిత కుటుంబ సభ్యులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా తెలంగాణలో ప్రజా సంక్షేమం కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. సిఎం రిలీఫ్ ఫండ్ బడుగు, బలహీన వర్గాలకు చెందిన ఎంతో మంది పేదలకు నాణ్యమైన వైద్యం అందించి ఆదుకుంటున్నట్లు తెలిపారు. మండలంలోని చల్మెడ, వెల్మకన్నె, చీకటి మామిడి, చొల్లేడు. మునుగోడు, కమ్మగూడెం, సోలిపురం, కొరటికల్, రావిగూడెం, రత్తిపల్లి, ఊకోండి గ్రామాలకు చెందిన పలువురు లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కర్నాటి స్వామియాదవ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బండ పురుషోత్తంరెడ్డి, నాయకులు వంటెపాక వెంకన్న, పోలగోని సైదులు, పగిల్ల సతీష్, ఏరుకొండ శ్రీనివాస్, పందుల పాపయ్య, బోయపల్లి రవి, దేశరాజు వెంకటేశ్వర్లు,జీడిమడ్ల జలంధర్, ఏరుకొండ నాగరాజు, గండు లక్ష్మయ్య, పగిళ్ల చంద్రయ్య, సింగం సైదులు తదితరులుపాల్గొన్నారు.



## మునుగోడు వార్త

## సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణి చేసిన ఎమ్మెల్యే

*చండూరు,31జులై,ప్రభాతవార్త:*



చండూరు మండలానికి చెందిన సుమారు 15లక్షల విలువగల సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను 41మంది లబ్దిదారులకు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి స్థానిక గెస్ట్‌హౌజ్‌లో సోమవారం పంపిణి చేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తనయుడు కూసుకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి చండూరు పట్టణంలోగత యూత్ సభ్యులకు స్పోర్ట్స్ కిట్లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత విద్యతో పాటు క్రీడారంగంలో రాణించాలనే ఉద్దేశంతో స్పోర్ట్స్ కిట్లను పంపిణి చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో రెండు గురుకుల పాఠశాలలు ఉంటే తెలంగాణ ప్రభుత్వంవచ్చాక 6గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఒక్కో విద్యార్థికి ఏడాదికి ఒక లక్ష,20వేల రూపాయలను కేటాయించి ఉన్నత విద్యను అందిస్తుందని అన్నారు.మునుగోడు నియోజయవర్గంలో రెసిడెన్సియల్ పాఠశాలను మంజూరు చేసినందుకు మునుగోడు ప్రజల తరుపున సిఎం కెసిఆర్‌కు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి పల్లె కళ్యాణి రవికుమార్, మున్సిపల్ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న, పట్టణ అధ్యక్షుడు భూతరాజు దశరథ, కౌన్సిలర్ కోడి వెంకన్న, అనేపర్తి శేఖర్, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు బొమ్మరగోని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## డాన్‌బోస్కో కళాశాలలో పాటలపోటీలు

*చండూరు రూరల్,31జులై,ప్రభాతవార్త:*



చండూరు మున్సిపాలిటీలో గల డాన్‌బోస్కో జూనియర్ కళాశాలలో మరియన్ పాటల మేరియన్ సోమవారం ఘనంగా నిర్వహించారు.పాటల పోటీలో వంద మంది విద్యార్థులు పాల్గొని గ్రూప్, సోలోగా పాటలు పాడారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మరినీకేతన్ ప్రిన్సిపాల్ కిరణ్,సిస్టర్ కల్పన హాజరయ్యారు. కళాశాల ప్రిన్సిపాల బాలశౌరి పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ,ద్వితీయ, తృతీయ బహుమతులను అందించి అభినందించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు సంగీత, సాంస్కృతిక రంగాలలో రాణించాలని అన్నారు.ఫాదర్ నరేష్,రాజేష్‌లు మాట్లాడుతూ పాటల ద్వారా సాహిత్యవిలువలపై విద్యార్థుకు నైపుణ్యం పెరుగుతుందని అన్నారు. సంగీతం,సాహిత్యం ఈ కళాశాలలో ఒక భాగమని, ఈ పోటీల ద్వారా విద్యార్థులు నైపుణ్యం పొందవచ్చన్నారు.కార్యక్రమంలో అద్యాపకులు వినోద్‌కుమార్,రమేష్, టిఎన్ చారి,కిరణ్‌కుమార్, మెహమూద్, అనిత, మధుర, రజిత, కృష్ణయ్య, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలు సత్వర పరిష్కారం చేయాలి: జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్

### వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలి



**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన అర్జీలను సత్వరం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా అధికారులను సమావేశ పరిచి అధనపు కలెక్టర్ జె. శ్రీనివాస్‌తో కలిసి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యలను ఆయా శాఖల అధికారులు తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని, శాఖల ద్వారా మద్య అంతర్గత సమస్యలు ఉంటే పరిష్కరించుకోవాలని అన్నారు. ప్రజావాణిలో ప్రజల నుండి అందిన ఫిర్యాదులు స్వీకరించి సంబంధిత జిల్లా అధికారులకు ఎండార్స్ చేస్తూ సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో రెవిన్యూ, సర్వే ల్యాండ్, రికార్డ్సు శాఖ, దివ్యాంగుల పెన్షన్‌లు, బిసి మైనార్టీ, ఎస్సీ కార్పొరేషన్ శాఖలకు సంబంధించి అర్జీలు అందజేశారు.

# నల్లగొండ జిల్లాకు ఇద్దరు నూతన డిఎస్పిలుగా బాధ్యతలు

- నల్లగొండ సబ్ డివిజన్ డిఎస్పిగా యం. శ్రీధర్‌రెడ్డి
- స్పెషల్ బ్రాంచ్ డిఎస్పిగా బి. సోమ్ నారాయణ సింగ్





**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:** నల్లగొండ జిల్లాకు నూతన డిఎస్పిలుగా బాధ్యతలు స్వీకరించిన యం. శ్రీధర్‌రెడ్డి, బి.సోమ్‌నారాయణ సింగ్‌లు జిల్లా ఎస్పి కార్యాలయంలో కె. అపూర్వరావును మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేయడం జరిగింది. నల్లగొండ సబ్ డివిజన్‌లో పని చేస్తున్న వి. నరసింహారెడ్డి, సిటి సైబర్ క్రైమ్‌కి బదిలీ చేయగా ఆయన స్థానంలో రాచకొండ సిపి పరిధిలో సిఐగా పనిచేస్తూ నూతనంగా డిఎస్పిగా పదోన్నతి పొందిన యం.శ్రీధర్‌రెడ్డిని నల్లగొండ సబ్ డివిజన్ డిఎస్పిగా కేటాయించగా సోమవారం రోజున బాధ్యతలు స్వీకరించడం జరిగింది. సూర్యాపేట రూరల్ సిఐగా పని చేస్తున్న నూతన డిఎస్పిగా పదోన్నతి పొందిన బి. సోమ్‌నారాయణ్‌సింగ్‌ను నల్లగొండ స్పెషల్ బ్రాంచ్ డిఎస్పిగా కేటాయించగా సోమవారం రోజున బాధ్యతలు స్వీకరించారు.


# నియోజకవర్గ శ్రేయస్సుకై మహాఛండీయాగం

### -పాంచాహ్నిక దీక్షతో నిర్వహిస్తున్న గొంగిడి దంపతులు

### -అనేక మంది పండితులచే కొనసాగనున్న బృహత్తర యాగం



**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** ఆలేరు నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, లోకళ్యాణము, జత్కళ్యాణము జరుపుటకు, వరుణ, వాయు పరమైన ప్రకృతి భయములు తొలగి లోకం పాడిపంటలతో అభివృద్ధి చెందుటకు గాను కలౌ ఛండీ వినాయకౌ అను శాస్త్ర వచనము అనుసరించి ఆలేరు నియోకవర్గ శాసనసభ్యురాలు గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి దంపతులు పాంచాహ్ణిక (ఐదు రోజుల పాటు) దీక్షతో "పంచాయతన పురస్సర దశమహావిద్య - మన్యుకల్ప - రుద్ర ప్రయుక్త మహాఛండీయాగమును నిర్వహిస్తున్నారు. ఈ యాగమును సోమవారం మొదలు పెట్టారు. ఈ యాగ కార్యక్రమాలను సహస్రాధిముగా రుద్రయాగములు, ఛండీ యాగములు నిర్వహకులు 600ల మందికి పైగా దేవాలయ ప్రతిష్టా యాజ్ఞికులు, కంచిపీఠ ఆస్థాన సిద్ధాంతి బ్రహ్మశ్రీ పాండురంగా శాస్త్రి, సుబ్రహ్మణ్య సిద్ధాంతి, ప్రముఖులైన 25 మంది వేద, స్మార్త, ఆగమ పండితులే బృహత్తరమైన యాగమును నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సోమవారం మొదలు కాగా ఆగష్టు 4న సాయంత్రం వరకు కొనసాగనుంది. ఈ యాగంలో విశేషంగా మొదటి రోజైన సోమవారం గణపతి పూజ, పుణ్యాహవచనం, ఋత్విగ్వరణం, దీక్షాధారణ, అరుణ పారాయణం, వేద పారాయణ, అగ్ని ప్రతిష్ఠాపన, మహావిద్యాహోమం, మన్యుకల్పహోమం, ఛండీహోమం, గణపతి యంత్రార్చన, కామాక్షీ దీపార్చన, నవావరణార్చన మొదలగు కార్యక్రమాలను వైభవంగా జరిగాయి. అదే విధంగా భక్తులు కూడా ఈ యాగంలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాల్సిందిగా గొంగిడి సునీతమహేందర్‌రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.











# పోలీస్ గ్రీవెన్స్ డే

### గ్రీవెన్స్‌లో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పి కె. అపూర్వరావు

### బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పని చేయాలి



**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే పోలీస్ గ్రీవెన్స్ డేలో భాగంగా సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 45 మంది అర్జీదారులతో మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈరోజు వచ్చిన ఫిర్యాదులు భూ సమస్యలు, భార్యభర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యల పైన ఫిర్యాదులు రావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్‌శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా చట్టవ్యతిరేకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు.

# పోలీస్ అధికారులకు బహుమతులు ప్రధానం



**ప్రభాతవార్త, సూర్యాపేట**

జిల్లాలోని పోలీస్ స్టేషన్లలో సంవత్సరాలుగా వివిధ కేసుల్లో, నేరాల్లో పోలీస్ స్వాధీనంలో ఉన్న వాహనాలను యజమానులు తీసుకెళ్లకపోవడంతో కోర్టు అనుమతులు తీసుకుని అంతర్జాలంలో నమోదు చేసి వేలం నిర్వహణకు కృషి చేసిన పోలీస్ అధికారులకు సోమవారం ఎస్పీ రాజేంద్రప్రసాద్ బహుమతులు ప్రధానం చేసి వారిని అభినందించారు. డిఎస్పీలు రవి, శ్రీనివాస్, మోటార్ ట్రాన్స్‌పోర్టు అధికారి శ్రీనివాస్, ఏవో సురేష్‌బాబు, పిసి సందీప్‌లకు బహుమతులు ప్రధానం చేసి అభినందించారు. పోలీసుల స్వాధీనంలో ఉన్న వాహనాలను గతంలో బహిరంగ వేలం ద్వారా విక్రయించడం జరిగింది. ఇందుకు సంబంధించిన జిల్లా పోలీసులను రాష్ట్ర డిజిపి అభినందించారు. మంచిగా పనిచేసిన అధికారులను ప్రోత్సహిస్తూ బహుమతులు అందజేశారు. అదే విధంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ గ్రీవెన్స్‌డే నిర్వహించారు. జిల్లా నుండి 10 ఫిర్యాధులు రాగా తక్షణమే చర్యలు తీసుకోవాలని భాదితులకు భరోసా కల్పించాలని ఎస్పీ రాజేం ద్రప్రసాద్ ఫోన్ ద్వారా పోలీస్ అధికారులను ఆదేశించారు. వ్యవసాయ పనులు ప్రారంభమైనందున రైతులు రహదారులపై జాగ్రత్తగా వాహనాలు నడపాలని అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ నాగభూషణం, ప్రకాష్, డిసిఆర్‌బి సిఐ రాజేష్, సిఐ అశోక్‌రెడ్డి, రాఘవులు, రామకృష్ణారెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.